


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 05-02-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 125 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పొత్తులకోసం చంద్రబాబు
# వెంపర్లాడుతున్నారు

- మొన్నటి వరకు ఎన్‌డిఏతో పొత్తు
- ఇప్పుడు కాంగ్రెస్‌తో..
- సీఎం చంద్రబాబు ప్రతీ విషయంలో యూటర్న్
- తెదేపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు
- భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా
- భాజపా ప్రజా చైతన్య బస్సు యాత్ర ప్రారంభం



పలాస: తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి విషయంలోనూ యూటర్న్ తీసుకున్నారని భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వేక్వార్టర్స్ వద్ద భాజపా ప్రజాచైతన్య బస్సు యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత చంద్రబాబు కాంగ్రెస్ నుంచి గెలిచారని.. ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం పార్టీ పెడితే ఆయన పంచన చేరారన్నారు. 1998లో వాజ్‌పేయి ప్రధాని అవుతారని తెలిశాక ప్రభుత్వ లబ్ధికోసం భాజపాతో చేతులు కలిపారని చెప్పారు. 2004లో భాజపా అధికారం కోల్పోగానే కొత్తవారితో జతకట్టారని.. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం నుంచి వైదొలిగాక ఏపీ ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌తో జతకలిశారని ఆయన ఆరోపించారు.

### తెదేపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు

తమ అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకే భాజపాపై తెదేపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించామని చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీల్లో సింహభాగం మొదటి ఐదేళ్లలోనే పూర్తిచేశామని.. తిరుపతిలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్.. విశాఖలో ఐఐఎం, తాడేపల్లిగూడెంలో ఎన్ఐటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ సంస్థలేవీ ఇంతకుముందు ఏపీలో లేవని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఎన్ఐపీఈఆర్ నెలకొల్పామని.. పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని కూడా ఏపీకి కేటాయించామని అమిత్‌షా చెప్పారు.

### బహిరంగ సభను రద్దు చేసుకున్న అమిత్‌షా

పలాసలో అమిత్‌షా పర్యటన జనం లేక వెలవెలబోయింది. బస్సు యాత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన.. బహిరంగ సభలోనూ పాల్గొనాల్సి ఉంది. వేలాది మంది కూర్చునేందుకు వీలుగా కుర్చీలను కూడా ఏర్పాటు చేశారు. అయితే జనం లేకపోవడంతో బహిరంగ సభను అమిత్‌షా రద్దు చేసుకున్నారు. ప్రజలెవరూ రాకపోవడంతో సభను ప్రజా చైతన్య యాత్ర బస్సు వరకే పరిమితం చేశారు.

### అమిత్‌షా రాకపై తెదేపా నిరసన

అమిత్‌షా రాకపై తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ, జిల్లా తెదేపా అధ్యక్షురాలు గౌతు శిరీష ఆధ్వర్యంలో

తరువాయి 2లో..

## పశ్చిమ బెంగాల్‌లో
# కేంద్రం చర్య దుర్మార్గం

**రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు .. ఫెడరల్ స్ఫూర్తికి ఇది విరుద్ధం**
**సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి : పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం చర్య దుర్మార్గమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రాష్ట్రాల్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలనే కేంద్రం తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఫెడరల్ స్ఫూర్తికి ఇది విరుద్ధమని.. దీనిపై అంతా ఐక్యంగా పోరాడుతామని స్పష్టంచేశారు. పార్టీ నేతలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

సహకార సమాఖ్య వ్యవస్థ అన్న మోదీ ఇప్పుడు రాష్ట్రాల హక్కులు కాలరాస్తున్నారని

తరువాయి 2లో..

# శ్వేతపత్రం విడుదల చేయాలి




వార్త 2వ పేజీలో..



# సొమ్ము కేంద్రానిది..సోకు రాష్ట్రానిది: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విమర్శ

విజయనగరం: రాష్ట్రం లోటు బడ్జెట్‌తో ఉందని కోటానుకోట్లు మంజూరు చేస్తే తెలుగుదేశం నాయకులు జన్మభూమి కమిటీలతోదోచుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు అమితషా ఆరోపించారు. సోమవారం స్థానిక మెసానిక్ టెంపుల్ ప్రాంగణంలో జరిగిన శక్తికేంద్రాల పార్లమెంటు నియోజకవర్గ సమావేశానికి విచ్చేసి అక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. చంద్రబాబుది యూ టర్న్ ...అని...చేసిన కేంద్రం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తాను చేస్తున్నట్లు ప్రకటించుకుని కేంద్రాన్నే విమర్శంచే నైజం తనదని విమర్శించారు. 4వేల కోట్లు లోటు బడ్జెట్ ఉందనగానే 6వేల 100 కోట్లు ఇచ్చామన్నారు. 14 అంశాలను ప్రవేశపెడితే 10 అంశాలను పూర్తిచేశామని తెలిపారు. రాష్ట్రంలో 20 ఇనిస్టిట్యూట్లు ప్రారంభించామని తెలిపారు. వైద్య విద్యకు 900 సీట్లు కేటాయించామని వివరించారు. నార్మాటిక్ సెంటర్, పెట్రోలియం యూనివర్శిటీ, ఎంఐపిఇఆర్. ఫార్మ ఇనిస్టిట్యూట్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ..ఇలా అనేకం ఉన్నాయని సోదాహరణంగా వివరించారు. 14వ ఆర్థిక సంఘం నుంచి 2లక్షల,44 వేల కోట్లు రూపాయలు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. చంద్రబాబు రాజకీయ మలుపులు అందరికీ తెలుసునని చెబుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా వచ్చి, పదవికోసం ఎన్టీఆర్ దేశం పార్టీలో చేరి...అతనిని నమ్మకద్రోహంతో కూల్చి ..తదుపరి ఎన్డీఏతో చేతులు కలిపి 2004లో దాని అధికారం కోల్పోతుందని తెలిసి బిజెపితో జతకట్టి తెలుగు ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి ఇప్పుడు మరలా మోడీనే విమర్శించి మళ్ళీ కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని మరలా తెలంగాణాలో దెబ్బతిన్నాక...తానే మరో కూటమి పెడతానని కేవలం పదవి కోసం పాట్లు పడుతుంటారని అన్నారు. 2019లో బిజెపి అధికారంలోకి రాగానే మళ్ళీ బిజెపికి వస్తానంటాడు. తాను వచ్చినా ఇక ఎన్డీయే తలుపులు వారికి తెరుచుకోవని స్పష్టంచేశారు. భారతమాలతో 14ఏఏ కోట్లు, సాగరమాల తో ఒకలక్షా, 64వేల కోట్లు రూపాయలు జాతీయ హోదా క్రింద 15000కోట్లు రూపాయలు ఇలా 5లక్షల, 56 వేల 985 కోట్లు రాష్ట్రానికి కేటాయించిన మోడి ప్రభుత్వాన్ని చూసి తన బిజెపితో...ప్రజలతో బంధం లేకుండా అవినీతితో బంధుత్వం పెట్టుకుంటున్నారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎవరు ముఖ్యమంత్రి కావాలో..ప్రధాన మంత్రి కావాలో విజ్ఞతగల ఓటర్లు తెలుసుకుంటున్నారని తెలియజేస్తారని అన్నారు.

సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును రుణాల రూపంలో ఇస్తూ సంక్షేమ పథకం అని చెప్పుకుంటున్న బాబు చాక్‌లైటు ఇచ్చి లోలక్‌లు లాక్కెళ్ళే రకమని వ్యాఖ్యానించారు. మోడిపై దుష్ప్రచారం చేస్తూ మోడీ ఇచ్చిన పథకాలను తానే ఇస్తున్నట్లు ప్రకటించుకోవడం చంద్రబాబు నైజమని అవి కూడా జన్మభమి కమిటీల ద్వారా దోచుకుంటున్నాడని అన్నారు. ఈ సభలో పార్టీ జాతీయ స్థాయి నాయకులు..రాష్ట్ర నాయకులు రాంలాల్, మురళీధర్, పురందేశ్వరీ, విష్ణుకుమార్, సునీల్ చౌదరి, రాష్ట్ర పార్టీ కోశాధికారి పాకలపాటి సన్యాసిరాజు, ఉత్తరాంధ్ర సమన్వయ కర్త బవిరెడ్డి సత్యారావు ,జిల్లా అధ్యక్షులు పెద్దింటి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు దేశరక్షణలో అసువులుబాసిన సైనికుల కుటుంబాలకు చెందిన వీరమాతలు బొట్టా నారాయణమ్మ, మామిడి లక్ష్మిలతో పాటు కెప్టెన్ దీక్షితులను సత్కరించారు.

మొదటి పేజీ తరువాయి

## పొత్తులకోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారు

కార్యకర్తలు కాశీబుగ్గ పాతబస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. అమిత్‌షా గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు నేతలను అదుపులోకి తీసుకుని కాశీబుగ్గ పీఎస్‌కు తరలించారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఎమ్మెల్యే శివాజీ, గౌతు శిరీష, కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌లోనే బైఠాయించారు.

## పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం చర్య దుర్మార్గం

చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. భాజపాకి లొంగిపోయిన వారిపై కేసులు ఎత్తివేస్తున్నారు. భాజపాని ఎదిరిస్తే పాతకేసులు బయటకు తీస్తున్నారన్నారు. మొన్న అఖిలేశ్, మాయావతిని లక్ష్యంగా చేసుకున్నారని. ఇప్పుడు మమతా బెనర్జీపై కక్ష సాధింపునకు దిగారని చంద్రబాబు నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష నేతలందరిపై కేసులు పెట్టి భాజపా ఆనందపడుతోందని విమర్శించారు. దేశస్థాయిలో ఉద్యమానికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని. అన్ని పార్టీలను సమన్వయం చేస్తూ జాతీయ పార్టీల నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. తిత్లీ తుపాను బీభత్సం సృష్టిస్తే భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా రాలేదు కానీ.. 4 నెలల తర్వాత ఇప్పుడు వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. అమిత్ షా పలాస పర్యటన రాజకీయస్వార్థం కోసమేనని. ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారు? అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రజల నిరసనల తీవ్రతను మోది, షా లు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# ఈ కళాకారులు మేరు పర్వతాలు

## ప్రసిద్ధ నటుడు గొల్లపూడి



విజయనగరం : వాయులీనంలో ద్వారం వారు మేరు పర్వతమ ప్రముఖ రచయిత, నటులు గొల్పఊడి మారుతీరావు అన్నారు. సంగత కళాశాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన సంగీత, సాహిత్య సభలో ఆయన మాట్లాడారు. సంగీతానికి, సాహిత్యానికి నిలయమైన విజయనగరం అజరామకీక్తి గలదన్నారు. ప్రముఖ నాలకరచయిత, చలన చిత్ర నటులు తనిఆకెళ్ళ భరణి మాట్లా డుతూ సంగీతంలో పరాకాష్ట శిఖరమైన వారు ఎలా ఉన్నారో...సంగీతాన్ని ఆ స్థాయిలో ఆస్వా దించే ప్రేక్షకులు విజయనగరంలో ఉన్నారని అన్నారు. సాశ్యాత్య సంగీతం ఉద్రోక పూరితం...కర్ణాటక సంగీతం శాంత సంచారి అన్నారు. తెలుగులో భక్తితో కృతులు గానం చేసిన అన్నమయ్య, త్యాగరాజు రచనలు కూడా అదే రీతిన చేశారని తెలిపారు. మనిషిని, మనిషిగా మార్చే శక్తి... మానవత్వం చూపగల శక్తి సంగీతానికి ఉందన్నారు. సంగీత సాహిత్యాల పట్ల ప్రభుత్వాలు అలసత్వం చూపినా, ప్రభుత్వాధీశుల, విజయనగరం మహారాజులకు కళలపట్ల గౌరవం కారణంగా ఉత్సవాలు ఇంకా జరుగుతున్నాయన్నారు. సంగీత విద్వాంసులు కొమాండూరి శేషాద్రి మాట్లాడుతూ మనిషి పుట్టుకతోనే మమైకమయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరి జవహర్‌లాల్, మాట్లాడుతూ మనమంతా ముందు ప్రకృతిని ఆరాధించాలని ఉద్బోదిం చారు. వి.లలితా, అన్న అప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనంతగిరిలో పసుపు-కుంకుమ కార్యక్రమం



అనంతగిరి : మండలంలోని వేంగడ పంచాయతీ వేంగడ గ్రామం లోని పంచాయతీ కార్యాలయం వద్ద రెటింపు పింఛను పసుపు కుంకుమ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొట్యాడ అప్పారావు మాట్లాడుతూ చెక్కులు పంపిణీ, పింఛను ఉద్దేశించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు యం.జొగులు సమర్డి దొన్ను మాజీ సర్పంచ్ కొండలరావు వెలుగు సిబ్బంది, గ్రామపెద్దలు.ఆడ పడుచుల అక్కలు ప్రజానీకం పాల్గొన్నారు.

## కోలనీగుడి సమస్యను పరిష్కరించండి

### కలెక్టర్‌కు కొత్తకోలనీవాసులు వినతిపత్రం

పరవాడ:మండల కేంద్రమైన పరవాడ కొత్తకోలనీలో గతంలో సర్వేనెంబర్ 1లోసాయిబాబాగుడినిమిత్తము కొంత స్థలాన్ని కేటాయించి అప్పట్లో స్థానికశాసనసభ్యులుబండారు సత్యనారాయణ మూర్తి శంకుస్థాపన చేసారు అని అన్నారు. అప్పట్లోశంకుస్థాపనచేసిన స్థలానికి గుడినిర్మాణానికి అనుమతించాలని కోరుతూపరవాడ కొత్త కోలనీ మహిళలు సోమవారము కలెక్టర్ నుకలిసి వినతి పత్రం అందజేసారు. ఈకార్యక్రమంలో గుదెశైలజ, దేవుడమ్మ మరియు అదికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సహిత విద్యాకార్యక్రమాలుపై అవగాహన

### ముఖ్యఅతిథిగా ఎమ్ఇఒ సునీత హాజరు



పరవాడ: పాఠశాలయాజమాన్య కమిటి సభ్యులకు మరియు దివ్యాంగుల తల్లిదండ్రులుకుసహితవిద్యాసర్వశిక్ష అభియాన్ అందిస్తున్నకార్యక్రమాలు గురించి వివరించారు. మండల విద్యావనరులుకేంద్రం(ఎమ్ అర్ సి)లోనిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడవిద్యాఖాదికారి ఎమ్ .సునీత హజరైన్నారు.

అనంతరము అమె మాట్లడుతూ సహితవిద్యాకార్యక్రమాలు గురించి సర్వశిక్షా అభియాన్ అందిస్తున్న దివ్యాంగుల కార్యక్రమాలు గురించిక్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో దివ్యాంగులు వారి తల్లిదండ్రులురిసోర్సుపర్సన్ లు సహితవిద్యా ఉపాద్యాయులుటి.కుమారి, శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా అప్పన్న తెప్పోత్సవం

## వేణుగోపాలుడిగా భక్తులకు దర్శనమిచ్చిన అప్పన్న

సింహాచలం: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ప్రతీ ఏటా నిర్వహించే ప్రధాన ఉత్సవాల్లో పుష్య బహుళ అమావాస్యనాడు జరిపే తెప్పోత్సవం అత్యంత విశిష్ట ఉత్సవం .స్వామి వారి కొండ ద్రిగువ వరాహ పుష్కరిణిలో ఈ ఉత్సవం శోభాయమానంగా జరిగింది ఉత్సవం సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొలిపి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం సాయం సంధ్యవేళ స్వామివారిని మెట్లమార్గం గుండా తీసుకువచ్చి అనంతరం స్వామివారిని పుష్కరిణి వద్దకు తీసుకొనివెళ్ళి దేవాస్థానం అధికారులు రంగు రంగు పూలతో సుందరంగా తీర్చిదిద్దిన హంసవాహనంపై స్వామిని ఆసీనులుకావించగా హంసనావపై భక్తులకు ఉభయదేవేరులతో వేణుగోపాల స్వామిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు అనంతరం హంసవాహనంపై విహరిస్తూ పుష్కరిణిమద్యలోగల మండపంలోకి చేరుకొని స్వామివారికి ప్రత్యేకపూజలు అనంతరం స్వామివారిని వొడ్డుకుచేర్చి పుష్కరిణి మండపంలో ముందుగాసిద్ధంచేసిన రథంపై తిరువీధి ఉత్సవం నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఈ ఉత్సవం పురష్కరించుకొని పుష్కరిణి చుట్టూ రంగురంగు విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు పుష్కరిణి గట్టుపై సాంస్కృతిక వేదిక ఏర్పాటు చేసి వివిధ సాంస్కృతిక కార్య క్రమ ములు ఏర్పాటుచేశారు.

ఈ సంధర్భంగా మహిళా భక్తులు స్వామి ముందు కోలాటం ప్రదర్శించారు ఈ సందర్భంగా సింహగిరిపై సాయంత్రం ఆరుగంటల నుండి స్వామివారి దర్శనములు నిలిపివేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి వచ్చారు.

# దివ్యాంగుల హక్కులపై అవగాహన

రోలుగుంట : దివ్యాంగుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులకు దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు, హక్కులు, చట్టాలపై స్థానిక భవిత కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఈర్లె అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ కల్పిస్తున్న బస్‌పాస్, పదవ తరగతి పరీక్ష ఫీజు రాయితీ, పోటీ పరీక్షల్లో సహాయకుని సమకూర్చటం, ఉపకార వేతనాలు, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్, స్టైఫండ్ వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు కె.సత్యనారాయణ, ఎంపిపిఎస్ హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ తక్షణమే రాజీనామా చేయాలి : ద్రోణంరాజు శ్రీనివాసరావు

విశాఖపట్నం : నరేంద్రమోడీ తక్షణమే రాజీనామా చేయాలి అని పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి హిందూ మహాసభ నాయకులు బొమ్మ పిస్తోలుతో కాల్చి జాతిపితను అవమానించినందుకు నిరసనగా ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పిలుపుతో సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ప్రధాన నరేంద్రమోడీ యావత్‌దేశ ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. బీజేపీ అండచూసుకొని ఆ పార్టీ అనుబంధ సంస్థలు సానుభూతిపరులు ప్రతిరోజు దేశంలో ఎక్కడో ఒకచోట విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని అటువంటివారిని అరెస్టు చేయకుండా నరేంద్రమోడీ ప్రభుత్వం కాపాడుతుందని ఎద్దేవా చేశారు.

మహాత్మాగాంధీని అవమానపరిచిన అరాచక శక్తులకు వెంటనే అరెస్టు చేసి నరేంద్రమోడీ చిత్తశుద్ధి చాటుకోవాలని హితవుపలికారు. అంతకుముందు మహాత్మాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరావు, కార్యక్రమ నిర్వాహకులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, దక్షిణ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్, లీగల్ సెల్ చైర్మన్ వజ్జిపర్తి శ్రీనివాస్, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ నాయకుడు మంత్రి రాజశేఖర్, యర్రంశెట్టి శ్రీనువాసరావు, కొణతల శ్రీనువాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ వద్ద గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు

## సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ

# పరస్పరం తప్పులు చేస్తున్నారు

### కేసీఆర్ నిశ్శబ్దత ఎందుకు..?

### కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ విజయశాంతి ధ్వజం

హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ విజయశాంతి ధ్వజమెత్తారు. మోదీ తప్పులను కేసీఆర్.. కేసీఆర్ తప్పులను మోదీ దాచిపెడుతున్నారని ఆరోపించారు. పశ్చిమ బంగాల్‌లో మమతా బెనర్జీ మద్దతు కోరినా కేసీఆర్ ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని ప్రశ్నించారు. రేపు కేంద్రంలో మోదీకి మద్దతు ఇవ్వడానికి సీఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో కుట్రలు జరిగాయని.. ఇప్పుడు మరోసారి పోరాడుతామని విజయశాంతి తెలిపారు. ఈవీఎంల్లో అవకతవకలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు.



బ్యాలెట్ బ్యాక్స్‌లు తేవాలని అన్ని పార్టీలు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

తనను పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నియమించినందుకు రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్రం చేసిన అన్యాయంపై

# శ్వేతపత్రం విడుదల చేయాలి

### ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు కొణతాల రామకృష్ణ

విశాఖపట్నం: రాష్ట్ర విభజన చట్టంలోని కేంద్రం హామీ ఇచ్చిన ప్రకారంగా తగినవన్నీ అమలు చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వానికి తీరని అన్యాయం జరిగిందని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిట్ట చివరి బడ్జెట్‌లో కూడా ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రం తీవ్రమైన అన్యాయం చేసిందని, విశాఖకు ఇస్తామన్న ప్రత్యేక రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అనేక ప్రాజెక్టులకు కేంద్రం మొండిచేయి చూపిందని విమర్శించారు.

ఈ విషయమైన కేంద్రానికి వెళ్లినపుడు కొంతమంది బృందం అభిప్రాయాలు తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని చెప్పారు. హామీలు ఇచ్చిన మేరకు కనీస నిధులివ్వకపోవడంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.

దుగ్గరాజపట్నంకు ప్రత్యామ్నాయంగా పోర్టును ఏర్పాటు చేస్తామన్నందుకు ఎన్నో ఆశలు పెట్టుకున్నామని కానీ కేంద్రం నిధులు రాల్చకపోవడంతో ఆ ఆశ కూడా అడియాశలయ్యాయని విమర్శించారు. అమరావతి అభివృద్ధికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో అన్నీ తాత్కాలిక భవనాలుగానే నిర్మించుకోవాల్సి వచ్చిందని దుయ్యబట్టారు.

ప్రత్యేక నిధులు కాకుండా ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే రాష్ట్రంలో నెలకొల్పాల్సిన పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు వచ్చి ఉండేవని పేర్కొన్నారు. ఆ సమావేశంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర నాయకుడు భీశెట్టి బాబ్జీ, సత్యవతి, జనార్ధన, పివిజి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్‌కు ఆధార్ ఉండాల్సిందే

దిల్లీ: రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి లబ్ధి చేకూరాలంటే ఆధార్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు తెలిపారు. చిన్న, మధ్య తరహా రైతులకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనికింద రైతులకు ఏడాదికి రూ.6వేలు అందజేస్తారు.

మూడు విడతల్లో లబ్ధిదారులకు ఈ నగదు అందనుంది. ఈ లబ్ధి చేకూరాలంటే రైతులు ఆధార్‌ను తప్పనిసరిగా ఉండాలి. గుర్తింపు నిరూపించుకునేందుకు రైతులు ఆధార్ నెంబరును ఇవ్వాల్సి ఉంది.

డిసెంబరు 2018-మార్చి 2019 వరకు తొలి విడత కింద రూ.2వేలను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఆధార్ నెంబరును ఆప్షనల్‌గా ఇచ్చారు. కానీ రెండో విడత నగదు బ్యాంకు ఖాతాల్లో వేయాలంటే అందుకు ఆధార్ నెంబరు తప్పనిసరి అని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

మొదట విడత నగదు పొందేందుకు ఆధార్‌కు బదులుగా డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, ఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులు ఏమైనా ఉన్న సరిపోతుంది. రెండో విడత నగదు పొందాలంటే మాత్రం తప్పనిసరిగా ఆధార్ నెంబరును అధికారులు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. అర్హులైన రైతులకు నేరుగా లబ్ధి చేకూరేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అర్హులైన రైతుల జాబితాను వీలైనంత త్వరగా రూపొందించిన కేంద్రానికి పంపించాల్సిందిగా సూచించారు.

రైతు పేరు, లింగం, ఎస్సీ/ఎస్టీ కిందకు వస్తారా లేదా? వారి బ్యాంకు ఖాతా నెంబరు, మొబైల్ నెంబరు వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ పథకం కింద 2హెక్టార్ల దాకా సాగుభూమి ఉండే రైతులకు ఏడాది రూ.6వేలు అందజేస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకే బదిలీ చేస్తారు.

ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికశాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

# కాపీ కొట్టేందుకా నలభై ఏళ్ల అనుభవం

హనుమాన్‌జంక్షన్: రాజకీయంలో 40 ఏళ్ల అనుభవం ఉందని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు 40 ఏళ్ల వయస్సు ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రకటించిన హామీలను కాపీ కొట్టడం సిగ్గుచేటని వైఎస్సార్ సీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరావు, గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు ఎద్దేవా చేశారు. హనుమాన్‌జంక్షన్‌లోని డాక్టర్ దుట్టా నివాసంలో ఆదివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.

డాక్టర్ దుట్టా మాట్లాడుతూ ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న చంద్రబాబుకు ఏనాడూ ప్రజా సంక్షేమం పట్టలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాయిలాలు ప్రకటిస్తున్నాడని దుయ్యబట్టారు.

వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రకటించిన వృద్ధాప్య, వింతతు పింఛన్లు రూ. 2 వేలకు పెంపు, ఆటో, ట్రాక్టర్ల ట్యాక్స్ రద్దు, డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూత వంటి పథకాలు ఎన్నికలకు ముందు చంద్రబాబు అమలుచేయడం టీడీపీ ఓటమి భయాన్ని బహిర్గతం చేస్తోందని చెప్పారు. వైఎస్ జగన్ వల్లే తమకు మంచి జరిగిందని రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్న విషయం ముమ్మాటికి వాస్తవమన్నారు.

### రహదారులు పరిశుభ్రంగా ఉండేలా

# పారిశుద్ధ్యం నిర్వహించండి

- 9వ వార్డులో పర్యటించిన కమిషనర్
- కాలువలలో పూడిక తీయండి
- మురుగు నిల్వ లేకుండా ప్రవహించేలా చూడండి
- పారిశుద్ధ్య లోపం, నిబంధనలు పాటించని వారికి జరిమాన
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: రహదారులు పరిశు భ్రంగాఉండేలా పారిశుధ్యాన్ని నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదే శించారు. రెండవజోన్ 9వ వార్డులో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కాలువలలో మురుగు నిల్వ లేకుండా పూడిక తీయాలని పేర్కొన్నారు. వీధి వ్యాపారులు వారికి కేటాయించిన స్థలం తప్ప, రహదారి ఆక్రమణ చేయరాదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఖాళీ స్థలాలను మెరుగు పర చాలని ఆదేశించారు. విధి నిర్వహణలో శ్రద్ధ చూపని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును సెలవుపై వెళ్ళాలని పేర్కొన్నారు. శానిటరీ సూపర్ వైజర్ విధులను సక్రమంగా నిర్వర్తించనందున వారంరోజుల జీతం ఆపాలని, పెట్రోల్ అలవెన్స్ రద్దు చేయాలని ఆదేశించారు.

పారిశుధ్య లోపం, నిబంధనలు పాటించని వారికి జరిమాన విధించాలని పేర్కొన్నారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### భైరవస్వామి ఆలయానికి

# భారీగా భక్తుల తాకిడి

**కనీస సౌకర్యాలు లేవంటూ భక్తుల మండిపాటు**



సింహాచలం :శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రపాలకుడు మరియు అనుబంధ ఆలయం అయనటు వంటి భైరవస్వామి ఆలయానికి అమావాస్య పురస్కరించుకొని భారీగా భక్తుల తాకిడి పెరిగింది. వేకువజామునుంచి భారీఎత్తున భక్తులు స్వామివారికి పంచామృత అభిషేకములు స్వామికి సమర్పించారు. స్వామి ఆలయం ఆవరణలో గుమ్మడికాయలో దీపములు పెట్టి స్వామికి మొక్కలు తీర్చారు. భక్తుల కార్లలో మోటార్ సైకిల్ ఆటోలో భారీఎత్తున హాజరుకావడంతో బైరవాకకు వెళ్ళే చిన్నపాటి దారి కిక్కిరిసింది. భక్తులు క్యూలైన్లో నిలుచుని ఎండబారినపడ్డారు. వారికి తాత్కాలికంగా టెంట్లు మరియు మహిళా అవసరాలకు తాత్కాలిక టాయిలెట్లు మరియు దాహార్తి తీర్చడానికి కనీస తాగునీరు ఏర్పాట్లు చెయ్యలేదని, వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగు ఏర్పాట్లు చేయకపోవడంతో మెయిన్ రోడ్డుపై వాహనాలు స్థంభించాయని, కనీసం ట్రాఫిక్ పోలీసులు లేకపోవటంతో అక్కడున్న సివిల్ పోలీసులే ట్రాఫిక్కును నియంత్రించి రోడ్డు మార్గాన్ని సుగమం చేశారని, కనీసం ఇప్పటికైనా దేవస్థానం అధికారులు భక్తులకు తగు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

### పింఛనుల పండగ సందర్భంగా

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

- తండ్రిలా, అన్నలా, కొడుకులా సీఎం ఆదుకుంటున్నారు
- పింఛనులు రెట్టింపు చేసినందకు మనపాలిట దేముడే
- రాబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలి
- రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెం: ఎన్టీఆర్ భరోసా పింఛనులు రెట్టింపు చేసినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్, 37వ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు ఆధ్వర్యంలో ఆ వార్డు ప్రజలు క్షీరాభిషేకం గావించారు. సోమ వారం ఉదయం 37వ వార్డు పరిదిలోగల ఇందిరానగర్-1 కమ్యూనిటీ హాలునందు రాష్ట్ర ముఖ్యమంత్రి అందచేస్తున్న ఎన్టీ ఆర్ భరోసా పింఛను కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులు , వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛనులు రెట్టింపు చేసి పంపిణీ చేశారు .మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరికి పెద్ద దిక్కులా ఇంటి భాద్యతలు స్వీకరించి ఇంటిలో ఉన్న ప్రతీ ఒక్కరు ఆనందంగా ఉండాలని ఎన్టీఆర్ భరోసా పింఛనులు రెట్టింపు చేసి అందరి ఆనందానికి కారణమైనారు .ఒక తండ్రిలా, అన్నలా, కొడుకులా అందరిని ఆదుకుంటున్నారు.

కాబట్టి ప్రతి ఒక్కరు నిండుమనస్సుతో ఆయన్ని ఆశీర్వదించి రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు .

# టీడీపీ హయాంలో అభివృద్ధి జీరో



ముళగాడ: జీవీఎంసీ 48 వ వార్డు పరిధిలో గల రామకృష్ణ పురం ప్రధాన కూడలి సోమవారం సాయంత్రం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది 48 వార్డు అధ్యక్షులు జి వి ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మల్ల విజయప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి 0 అంటూ ఇదే విధంగా ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాలలో జగన్ చేపట్టిన నవరత్నాలలో భాగమేనని నవరత్నాలకు చూసి వైఎస్ఆర్సీపీకి ప్రజలు మరింత చెరువు అవుతున్న తరుణంలో వీటిని కాపీ కొట్టి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నారని వీటిని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మరని ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి చేశామంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని అవినీతి అంతా ఇక్కడే జరుగుతుందని ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని కొడతారని అభివృద్ధి జరగాలంటే వైయస్సార్ పార్టీ తోనే సాధ్యమని పెన్షన్ల పేరుతో గృహ నిర్మాణాలు పేరుతో ప్రజలను మరింత మోసం చేస్తున్నారని మండిపడ్డారు అనంతరం మహిళలు అందరకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు రామ్మోహన్రెడ్డి వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గాడి సత్యన్నారాయణ పిల్ల కన్నబాబు పత్ని రావు మళ్ళా ధనాలత తదితరులు పాల్గొన్నారు

# భారతీయ యువతకు జపాన్ గౌరవం

**గీతం జపాన్ జాబ్ ఫెయిర్‌లో కంపెనీల ప్రతినిధులు**



సాగర్‌నగర్: నైపుణ్యానికి తోడు కష్టపడి పనిచేసే తత్వం, నాయ కత్వ లక్షణాలు, నిజాయితీ గల వక్తిత్వం గల భారతీయ యువతను జాపాన్ గౌరవిస్తుందని అత్యధిక వేతనాలతో నియమించుకోవడానికి సిద్దంగా ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన జపాన్ జాబ్ ఫెయిర్‌లో ఆదేశపు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో దేశంలో తొలిసారిగా జపాన్‌లోని పలు కంపెనీలు విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా "జపాన్ జాబ్ ఫెయిర్ "ను నిర్వహిస్తున్న సందర్భంగా 15 మంది సభ్యులు గల జపాన్ ప్రతినిధి బృదం విద్యార్థులతో ముందుగా సమావేశం అయింది. జపాన్‌కు చెందిన టోక్యోల్యబ్ ప్రతినిధి హిరోకి తొమియామా, డెన్సో ఇంటర్నేషనల్ ప్రతినిధి ఇసాఓ హటోరి, గ్లోబల్ ఎసెట్ ప్రతినిధి టమియో బాండో, ఎన్.జపాన్ సంస్థ ప్రతినిధి కోజిమోరాటా, ఇన్ఫోబ్రిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు నహోసిగేటా, మసనోరియ మోటో, ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేట్ సొసైటీ సీనియర్ కన్సల్టటెంట్ అరదీప్ సాహ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ జపాన్ పని సంస్కృతి ప్రపంచంలోనే ఉత్తమమైనదని అక్కడి కంపెనీలలో పనిచేయడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చునన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ గీతం భోదన, పరిశోధన ప్రగతిని వివరించారు. జపాన్ జాబ్ ఫెయిర్‌లో ఎంపిక కాబడిన వారికి 15 లక్షల రూపా యిల వార్షిక వేతనం లభించే అవకాశం ఉంది. . జాబ్ ఫెయిర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ తెలిపారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్కేఎస్వీ కుమార్**

విశాఖపట్నం: ఆర్టీసి కార్మికులకు తక్షణమే ఫిట్‌మెంట్ 50శాతం ఇవ్వాలని, ఆర్టీసిని పరిరక్షించాలని, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం తదితర డిమాండ్లతో ఈ నెల 6వ తేదీ నుండి జరుగుతున్న సమ్మెకు సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్‌కెఎస్‌వి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం తన డిమాండ్ నోటీసులో పేర్కొంటూ ఆర్టీసి కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత అనేక నెలలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించలేదని విమర్శించారు. ఆర్టీసి నష్టాలపేరు చెప్పి కార్మికుల జీతభత్యాల్లో కోత విధిస్తామనడం అన్యాయమని పేర్కొన్నారు.

ప్రభుత్వ అక్రమ రవాణాను అరికడితే కోట్లాది రూపాయలు ఆర్టీసికి ఆదాయం వస్తుందని తెలిపారు. అనుమతిలేని రూట్లలో ప్రైవేట్‌బస్సులు విపరీతంగా తిరుగుతున్నాయనీ, ఇవన్నీ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులవేనని తెలిపారు. ఆర్టీసిని వ్యాపార దృష్టితో కాకుండా ప్రజల సంక్షేమ కోణంలో చూడాలి. ఆర్టీసికి ఇస్తున్న డీజిల్‌పై ట్యాక్స్ తగ్గించినట్లు అయితే వేలాది కోట్ల రూపాయలు మిగులుతాయి. ప్రజలకు ఎంతగానో సేవలందిస్తోన్న ఆర్టీసిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ప్రజలది. ఆర్టీసి అభివృద్ధికి అహర్నిశులు పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు గ్రేటర్ విశాఖనగర కమిటీ డిమాండ్ చేస్తోంది.

లేని పక్షంలో ఫిబ్రవరి 6 నుండి ఆర్టీసి జెఎసి తలపెట్టిన సమ్మెలో కార్మికులకు అండగా ప్రజల్ని కూడా భాగస్వాములను చేస్తామని కుమార్ హెచ్చరించారు.

### ప్రాథమిక దశలోనే

## కేన్సర్ గుర్తించడానికి బయోమార్కర్‌లు

**కేన్సర్ దినం సందర్భంగా గీతం రిజిస్ట్రార్ బాలాజీ**



సాగర్‌నగర్: ప్రపంచ వ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అధికమవుతోందని అయితే ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను గుర్తించి చికిత్స ప్రారంభించగలిగితే కేన్సర్‌ను అదుపులో ఉంచవచ్చునని దీనికి బయోమార్కర్‌లు దోహదపడగలవని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కేన్సర్ గుర్తించడానికి ప్రాధమిక దశలో చేసే పరీక్షలపై ప్రజలలో అవగాహన పెరగాలన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) గైనకాలజీ విభాగం వైద్యురాలు డాక్టర్ సి.హెచ్. విజయలక్ష్మీ మాట్లాడుతూ యువత ప్రస్తుతం కేన్సర్ గుర్తించడానికి అందుబాటులోకి వచ్చిన కేన్సర్ టీకాలను చేయించుకోవడం ద్వారా కేన్సర్‌కు ప్రాధమిక దశలోనే అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. గైనకాలజీ కేన్సర్ లక్షణాలు, ప్రాధమిక దశలోనే ఏ విధంగా గుర్తించవచ్చు అనే అంశాలను వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్. శరత్‌చంద్ర బాబు మాట్లాడుతూ కేన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడానికి నానోటెక్నాలజీ ఉపయోగపడగలదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వి.రాజగోపాల్, బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ మళ్ళ. రామారావు,నిర్వహక కార్యదర్శి డాక్టర్ సి.హెచ్.సురేఖ తదితరులు పాల్గొని ప్రసంగించారు.నగరంలోని వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు కేన్సర్ పై క్విజ్, వ్యాసరచన, వ్యక్తృత్య పోటీలను నిర్వహించారు.

***గీతం ఎన్.ఎస్.ఎస్.ర్యాలీ..***

అనంతరం గీతం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహించిన కేన్సర్ పై అవగాహన ర్యాలీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.వి.స్వామి, ప్రోగ్రాం ఆఫీసర్‌లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ జి.నవీన్, కె.గగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహోదయ స్నానాలకు భారీగా తరలివచ్చిన భక్తులు



భీమునిపట్నం : భీమిలి సముద్రం లో మహోదయ పుణ్యస్నానాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందు కోసం గత నాలుగు రోజుల క్రితం నుంచి అధికారులు సన్నాహాలు చేసారు. ఈ మేరకు మహోదయ పుణ్యస్నానాలకు వచ్చిన భక్తుల కోసం అధికారులు అన్నిరకాల భద్రతా ఏర్పాట్లు చేసారు. మహోదయ పుణ్య గడియలు ఉదయం 6.36 నుంచి సాయంత్రం 5.38 నిముషాలు వరకూ ఉండడంతో ఉదయం నాలుగు నుంచే భక్తులు హాజరయ్యారు. అమావాస్య సోమవారం శ్రవణ నక్షత్రం మాఘమాసంలో వస్తే మహో దయం మనీ ఆసమయంలో సముద్రం లో స్నానాలు చేస్తే ముక్తి లభింస్తుందని పండితులు చెప్పిన విధంగానే భక్తులు స్నానాలకు అధిక సంఖ్య లో హాజరయ్యారు. స్నానాలకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారనే ఉద్దేశ్యం తో ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసారు.

భక్తులకు, వాహనదారులకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. భక్తులు సౌకర్యార్థం 3 కంట్రోల్ రూం లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం నాలుగు వందల మంది పోలీసులను పెట్టారు. భక్తుల రక్షణ కొరకు బారికేడ్లను ఏర్పాటు చేసారు. 150మంది గజ ఈతగాళ్ళను, 30బోట్లను, బోటును ఏర్పాటు చేశారు.

స్నానాలు చేయడానికి జివిఎంసి కార్యాలయం ఎదురు గా ఒక పుష్కర గాటు,క్లబ్ ఎదురుగా ఒక గాటు , నోవాటెల్ ఎదురు గా ఒక గాటు లతో పాటు బీచ్ లో స్నానం చేసి వచ్చిన వారికి ఫ్రెష్ వాటర్ తో షవర్ లను కూడా ఏర్పాటు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకోవడం కోసం ప్రత్యేకంగా గుడారాలను, అదేవిధంగా తాత్కాలిక మరుగుదొడ్లును ఏర్పాటు చేశారు. స్నానం చేసిన తరువాత భక్తుల సౌకర్యార్థం దైవదర్శనం చేసుకోవడానికి అక్కడ శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి కమిటీ వారు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసారు.ఇందులో కమిటీ సభ్యులు గాడు అప్పలనాయుడు,జి. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సుసరాపు.మధుశర్మ ఏర్పాటు చేసిన శివ విగ్రహాన్ని,మరియు రొంపిచెర్ల. శింగరాచార్యులు, ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ నమూన భక్తు లను ఆకట్టుకున్నాయి.వచ్చిన వారికీ తీర్ధ ప్రసాదాలు అందజేశారు. 3 అంబులెన్స్ లను,వైద్య సిబ్బంది ని స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేశారు. తగరపువలస నుంచి భీమిలి వాహనాలు మీద స్నానాలకు వచ్చే భక్తులు భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ వరకే వాహనాలను అనుమతి ఇచ్చారు. అక్కడ నుండి కాలినడకన స్నానఘట్టానికి చేరుకున్నారు.

అదే విధంగా భీమిలి దొరతోట మీదుగా వచ్చేవారికి కృష్ణా కాలనీలో, బీచ్ రోడ్డు నుంచి వచ్చేవాహనదారులకు ఎస్.ఒ.ఎస్ వద్ద వరకే వాహనాలు అనుమతి ఇవ్వడంతో కొంతవరకు ఇబ్బందులు పడ్డారు.

ముస్లిం అసోసియోషన్ సోదరులు భక్తులకు మజ్జిగ,వాటర్ పెకెట్స్ అందజేసారు. అలాగే వై.సి.పి. పార్లమెంట్ ఇన్ చార్జ్ ఎం.వి.వి.సత్యనారాయణ ఆద్వర్యంలో పులిహార పెకెట్స్ వాటర్ పంపిణి చేశారు.ఇందులో నాయుకులు ఎస్.కరుణాకర్ రెడ్డి,అల్లిపిల్లి.నర్సింగరావు, గుండాసు. మదునాయుడు, చెల్లూరి.గౌరినాయుడు. అప్పల.నరసింహరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహోదయ స్నానాలలో పాల్గొన్న గంటా



భీమునిపట్నం : మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం భీమిలి లో జరుగుతున్న మహోదయ పుణ్య స్నానాము చేసి అనంతరం యం.పి.పి. యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. మరియు బీచ్ లో ఏర్పాటు చేసిన దేవాలయంలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోదయ సందర్భంగా స్నానాలు చేస్తే పాపాలు పోతాయని పురాణాలు చెపుతున్నాయి ఉగ్రనరసింహ స్వామి ఉగ్ర రూపం లో వచ్చి ఇక్కడకు వచ్చి శాంతి రూపంలో వెలిసారని పండితులు తెలిపారని అన్నారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అన్నిఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. ఇది వరకు కన్నా భక్తులు ఇప్పుడు తక్కువ వచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో తేజ్ భరత్, భీమిలి ఎమ్మార్వో గంగాధర్, జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్, భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు , మాజీ యం.పి.పి కోరాడ రాజబాబు , యం.పి.పి యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ , భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు , తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్ , మండల పార్టీ అధ్యక్షుడు డిఏఎన్ రాజు , నాయకులు గాడు అప్పలనాయుడు , గొలగాని నరేంద్ర కుమార్ , టీడీపీ నాయకులు పెంటపిల్లి యోగేశ్వర్రావు,గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు స్నానఘట్టాలను సందర్శించారు.

## గ్యాస్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలి

అచ్యుతాపురం : ప్రజల నుండి అదిక ధరలు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలని పూడిమడక శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు నూకరాజు అన్నారు.సోమవారం ఆయన గ్యాస్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కె కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు .పూడిమడకలో గ్యాస్ సిలిండర్లు సరపరా చేసే గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కాకుండ సిలిండర్ కి అదనంగా 55 నుంచి 65 రూపాయిలు వసూలు చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు . వినతి పత్రం అందించిన వారిలో వి శ్యామలరావు ,ఎం వసంతరావు ,ఎం అప్పలరాజు తదితరులు ఉన్నారు .

విజయభాను

## సంపాదకీయం

### ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు

సమకాలీన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధానాల కోసం ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు-2019 స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైంది. కానీ సదస్సు ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలను ఏ మేరకు తీర్చగలదనే ప్రశ్న ఎదురవుతున్నది. ఐదు రోజులు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది ప్రతినిధులు హాజరవుతారు. వంద ప్రభుత్వాలు, వెయ్యి ప్రఖ్యాత కంపెనీలు కూడా ఈ సదస్సులో భాగస్వామ్యవుతున్నాయి. ఈసారి డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పు, నాలుగవ పారిశ్రామిక విప్లవానంతరం ప్రపంచం ముందున్న సమస్యలు, సవాళ్లను ప్రధానంగా చర్చించాలని నిర్ణయించారు. కానీ ప్రధాన దేశాల భాగస్వామ్యంతో సాగాల్సిన ఈ సదస్సు ఈసారి కళ తప్పిందనే చెప్పాలి. అమెరికా, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ఆసియా నుంచి అతి ప్రధానమైన చైనా, భారత్ కూడా హాజరుకావటం లేదు. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించవలసిన తరుణంలో ప్రధాన దేశాలే సదస్సుకు అంత ప్రాధాన్యమివ్వకపోవడం గమనార్హం. ప్రపంచ ఆర్థికస్థితిగతులు, ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక ఫోరం ప్రాధా న్యం మరింత పెరిగింది. ఈ మధ్య అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాల్లో జరుగుతున్న ప్రజాందోళనలు దీనికే అద్దం పడుతున్నాయి. కొంతకాలంగా అమెరికా సహా అభివృద్ధి చెందిన యూరప్ దేశాలన్నీ స్వీయ రక్షణ విధానాలను అనుసరించటంతో ప్రపచీకరణ విధానాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలుగటం, అమెరికా స్వీయరక్షణ విధానాలతో ఎగుమతులు, దిగుమతుల పై ఆంక్షలు విధించటం లాంటి చర్యల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఫ్రాన్స్‌లో ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నెలల తరబడి ఉద్య మిస్తున్నారు. ఇంధన ధరలు తగ్గించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికల సన్నాహాలు, ప్రచార పనుల కారణంగా ప్రధాని మోదీ దావోస్ సదస్సుకు హాజరుకావటం లేదన్నది బయటకు కనిపిస్తున్న కారణం. దావోస్ సదస్సులో పాల్గొనక పోవటానికి ట్రంప్, మోదీ తదితరులు స్థానిక కారణాలు చూపుతున్నా, అంతకన్నా ముఖ్యమైన విధానపరమైన అంశాలు కారణమై ఉంటాయన్నది ఊహించవచ్చు. నిన్నమొన్నటి దాకా ప్రపంచీకరణను నెత్తికెత్తుకున్న దేశాలే నేడు జాతీయవాద నినాదాలతో స్వీయరక్షణ విధానాలకు పెద్దపీట వేయటం ప్రధానంగా చెప్పుకోదగినది. వాతావరణ మార్పు ప్రధాన అంశంగా దావోస్ సదస్సులో చర్చనీయాంశం గా ఉన్నా, ప్యారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొ లుగడం ప్రపంచ దేశాలను హతాశులను చేసింది. ఈ కోవలోనే ప్రపంచ ఆర్థిక సదస్సు ఏ నిర్ణయాలు చేసినా అమలుచేసేవారు కరువైపో తున్న తరుణంలో దానివైపు చూసేవారు లేకపోవటం సహజ పరిణామమని చెప్పక తప్పదు. ఏటా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సమావేశాలకు ముందు అంతర్జాతీయ హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ప్రపంచ ఆర్థిక స్థితిగతులపై నివేదిక విడుదల చేయటం ఆనవాయితీ. ఈసారి తన నివేదికలో అనేక భీతిగొలిపే విషయాలను ప్రపంచం ముందు ఉం చింది. ప్రపంచవ్యాప్తంగా అశాంతి, సామాజిక ఆందోళనలకు నానాటికీ పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలే కారణమని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా సంపద పెరిగి అభివృద్ధి జరుగుతున్నా ఆర్థిక అంతరాలు పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమని సూచించింది.

ఆక్స్‌ఫామ్ తన నివేదికలో గణాంకాలతో సహా దేశ దేశా ల అభివృద్ధి తీరును చెబుతూ ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంపద 12 శాతం పెరిగితే, అదే సాధారణ ప్రజలు, పేదల సంపద 11 శాతం క్షీణించిందని తెలిపింది. ప్రపంచ కుబేరులు రోజుకు 250 కోట్ల డాలర్ల సంపద పోగుచేసుకుంటున్నారని అంటూ, సంపద అందరికీ అందకపోవటం అశాంతికి ఆజ్యం పోస్తున్నదని వివరించింది. ఈ నేపథ్యంలోనే భారత్ గురించి కూడా కఠిన వాస్తవాలను తెలియజెప్పింది. దేశంలో ధనవంతుల సంపద 39 శాతం పెరుగగా, జనాభాలో సగభాగం సంపద మూడు శాతం మాత్రమే పెరిగిందని తెలిపింది. దేశంలో 77.4 శాతం సంపద పది శాతంగా ఉన్న ధనవంతుల దగ్గర పోగుపడి ఉండగా, మరోవైపు పది శాతం మంది అంటే 13.6 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఆకలి దప్పులతో అలమటిస్తున్నారని వాపోయింది.

# టీడీపీని గెలిపించి రుణం తీర్చుకోండి



విజయనగరం : ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతున్న తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించి మరలా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రుణం తీర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని 23, 27, 29, 30, 31, 33, 34,36వార్డుల్లో పెంచిన ఫించన్లు, పసుపు, కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతోనే పసుపు, కుంకుమ పేరుతో ప్రతీ మహిళలకు ఆర్థిక సహాయంగా రూ.10వేలను అంది స్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రతిపక్షపార్టీలు ఎన్ని అవాస్తవాలు చెప్పినా మహిళలంతా చంద్ర బాబు నాయుడు వెంటే ఉన్నారన్నారు. మూడు విడతలుగా పసుపు, కుంకుమ చెక్కులు బ్యాంకు ఖాతాలో జమవుతా యన్నారు. రాష్ట్రంలో 2వేల రూపాయల ఫించను, పసుపు, కుంకుమ పథకం క్రింద రూ.10వేలు చెక్కులు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్య క్రమంలో ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, వైస్ చైర్మన్ కనకల మురళి, కౌన్సిలర్లు మేకా అనంతలక్ష్మి, సైలాడ అన్నపూర్ణ, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, బలివాడ లలిత, కొర్నాన రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, బలివాడ అప్పారావు, మేకా కాశీవిశ్వేశ్వరుడు, శంకరరావు, భాస్కరరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రహదారి భద్రతా వారోత్సవాలు



అనకాపల్లి : పట్టణంలో సోమవారం జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ 30వ రహదారి భద్రతావారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా నెహుచౌక్ జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ అట్టాడ బాబూరావు అన్నారు. ముందుగా ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు భద్రతకు హెల్మెట్ దరించుకుని ప్రయాణించాలని, ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు అవగాహన కలిగి ప్రయాణించాలని అన్నారు. ఏటా రోడ్డు ప్రమాదాలలో 1.47 లక్షల మంది ప్రమాదాలలో చనిపోతున్నారని, హెల్మెట్ దరించడం వలన ప్రమాదాల మరణాలను 40 శాతం వరకు తగ్గించవచ్చునన్నారు. డిఎస్పీ ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ యూనిఫారంలో ఉన్న, పోలీస్ లేదా అధికారి మీ వాహనంను ఆపినప్పుడు ట్రాఫిక్ నిబందనలను అనుసరించి, ఇతర రోడ్డు వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా ఉండాలన్నారు. మోటర్ వాహనంపై నడిపినప్పుడు ఎట్టి పరిస్దితిలో లేదా మొబైల్, ఇతర సమాచార పరికరములు ఉపయోగించడం నేరమన్నారు. ప్రయాణీకులను చేరవేయువాహనంలో మండే గుణం విస్పోటనం, ప్రమాద బరిత వస్తువులను ఎట్టి పరిస్తితిలో చేరవేయరాదన్నారు. రోడ్డు ప్రమాదాల వలన కుటుంబానికి తీవ్ర నష్టం జరుగుతుందని, తగు జాగ్రత్తలు తీసుకుంటే, రోడ్డు ప్రమాదాల నుండి ఆ కుటుంబం సురక్షితంగా ఉంటుందని అన్నారు. రవాణా శాఖాధికారులు ఎం.వి. బుచ్చిబాబు, వేణుగోపాలరావు, సుదీర్, ఉష, తదితరులు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో మరణించే వంద మందిలో 29 మంది ద్విచక్రవాహనాలకు సంబందించినవారేనని, రహదారి మోటార్ సైకిళ్లపై ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ దారణ భద్రత ప్రతీ వ్యక్తి అవసరమన్నారు. హెల్మెట్ దరించని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పాదచారులకు ఇతర రోడ్డు వినియోగదారులకు ప్రాధాన్యత ఇస్తూ మీ వాహనమును స్టాప్‌లైన్‌కు ముందే మీ వాహనం ఆపాలన్నారు. జాతీయరహదారిపై అత్యవసర సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు 10.33 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు అత్యవసర సమయంలో 108 అంబులెన్స్‌కు హైవే పెట్రోలింగ్ వాహనానికి ఫోన్ చేయాలన్నారు. ఫోన్ నెంబర్లు 9953361188, 9505168630 గల నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. వాహన డ్రైవర్లు అందరూ నిబందనలు పాటించి, చట్టాన్ని గౌరవించడమే కాకుండా, వారి వ్యక్తి గత భద్రతను పెంపొదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసాద్, టౌన్ సిఐ తాతారావు, ట్రాఫిక్ సిఐ కిరణ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై స్వామినాయుడు, టౌన్ ఎస్సైలు ఎం. శ్రీనివాసరావు, అప్పన్న, వెహికల్ ఇన్స్‌పెక్టర్లు సుదీర్ , వేణుగోపాల్, ఉషా, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

### పసుపు కుంకుమ పింఛన్లు పంపిణీ

కొయ్యూరు : రాష్ట్రంలో మహిళలకు ఉన్నత స్థానం కల్పించి వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును మహిళలు వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎంవివి.ప్రసాద్ కోరారు. సోమవారం ఎంపిపి జి.సత్యనారాయణ, జెడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తిల ఆధ్వర్యంలో మంప, మర్రివాడ, చీడిపాలెం, రాజేంద్రపాలెం అల్లూరి కళామందిరం వద్ద టీడీపీ నాయకులకు, నేతలకు డ్వాక్రా మహిళలు, పెద్ద ఎత్తున పాల్గని ముగ్గులు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో అభివృద్ధిని చేస్తున్నారన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, చంద్రన్న బీమా, పసుపుకుంకుమ, చంద్రన్న పెళ్లి కానుక, రైతు రుణమాఫీ చేస్తూ ప్రజలు మనసులో చెరగని ముద్ర వేశారన్నారు.

## కవి సమయం

### మర్రిచెట్టు

ఊడలు నాటే మర్రిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంభీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభిష్టంపై - భూస్థాపితం తధ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మర్రివిత్తువై ఇంతింతై
అంతై మర్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

**రచయిత**
**యల్.సిద్ధూ**

## పంచాంగం

మాసం : పుష్య; తిథి :శు॥ పాడ్యమి రా.3.36; ధనిష్ట పూర్తి; ఉ.వ.9.40ల 11.27.

**మంగళవారం 05 -02 -2019**

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**మిధునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవలు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, అప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

# వెంకన్న, చంద్రన్న ఫ్లెక్సీలకు పాలాభిషేకం

విశాఖపట్నం : వెంకన్న-చంద్రన్నలకు పాలాభిషేకం జి.వి.ఎం.సి. 28వ వార్డులో ఉన్న వెంకటేశ్వరమెట్ట వెంకటేశ్వస్వామి గుడి వద్ద డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఏమిటనగా ప్రపంచమంతా ఆరాధ్యదైవంగా పూజిస్తున్న కలియుగ భగవంతుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కాగా, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆడపడుచులకు దేవుడుగా కొలుచుకునే వ్యక్తి కలకాలం నూరేళ్ళు ఆరోగ్యంగా బ్రతకాలని శ్రీ వెంకటేశ్వరస్వామికి పూజలు చేసి, ఫ్లెక్సీ రూపంలో తయారుచేసిన వెంకన్నకు పాలాభిషేకం చేస్తూ, మా పెద్దన్న అయిన చంద్రన్న ఫ్లెక్సీకి కూడా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరు డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ 94 లక్షల మంది డ్వాక్రా అక్కచెల్లెళ్లకు చంద్రన్న ఇస్తున్న పసుపు-కుంకుమ కానుక.. ఇప్పటికే ప్రతి సభ్యురాలికి 10 వేల రూపాయలను అందించడం జరిగింది. చంద్రన్న ఇప్పుడు మళ్ళీ మరోసారి, ఇంకో 10 వేల రూపాయలు ఉచితంగా ఇస్తున్నారు. ఈ డబ్బును సభ్యురాళ్ళు తిరిగి చెల్లించనవసరం లేదు. ఫిబ్రవరిలో 2,500/- రూపాయలు నగదు రూపంలో, మార్చి నెలలో మరో 2,500/- రూపాయలు మరియు ఏప్రిల్ నెలలో 5,000/- రూపాయలు పోస్ట్ డేటెడ్ చెక్కు ఫిబ్రవరి నెలలోనే ఇవ్వడం జరిగింది. దీనితో కలిపి 2014 సం జూన్ నుండి వడ్డీ మాఫీతో కలిపి ఇప్పటి వరకు ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇచ్చింది అక్షరాల 21 వెయ్యి కోట్లు రూపాయలు. అలాగే ఆంధ్రప్రదేశ్లో 12 రకాల పెన్షనర్స్ని కలిపితే 55 లక్షల మంది అవుతారు. వీరికి ప్రతినెలా ఖర్చు పెడుతున్నది. 13 వందల కోట్ల రూపాయలు. సంవత్సరానికి 15 వేల 6 వందల కోట్ల రూపాయలు. మొత్తం 5 సంవత్సరాలకు 78 వేల కోట్లు. ఈ యొక్క బడ్జెట్ చిన్న రాష్ట్రాలైన నాగాలాండ్, మేజోరామ్ రెండు రాష్ట్రాల బడ్జెట్తో సమానం. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం 110 పైగా పథకాలను ప్రవేశపెట్టి ఆ యొక్క పథకాలను ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తి లబ్ది పొందియున్నారు. మొన్న రాజమండ్రిలో జరిగిన బి.సి. సదస్సులో 15 బి.సి. ఉపకులాలకు కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేసారు. మహిళలు గళం విప్పి 'మళ్ళీ మళ్ళీ మీరే రావాలి', 'సాహో చంద్రన్న', 'థాంక్యూ సి.ఎం. సార్' అని పెద్దపెట్టున నినాదాలు చేసారు.



ఈ యొక్క కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాల అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి, సత్య, మాధవి, గౌరమ్మ, కిరణ్మయి, జ్యోతి, లక్ష్మి, తులసి, మీన తదితరులు పెక్కు సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా శక్తి వంతులు కావాలి

విశాఖపట్నంః పరిశ్రమల ఏర్పాటుపై.. దృష్టి పెట్టాలి సాంకేతిక నైపుణ్యత అందిపుచ్చుకోవాలి మహిళా సాధికారతోనే.. దేశాభివృద్ధి ఎమ్మెల్యే వాసుపల్లి గణేషకుమార్ సంక్రాంతి పండుగలా.. పసుపు-కుంకుమ కార్యక్రమం సంద్రమే చిన్నబోయేలా.. మహిళాప్రభంజనం. మహిళలు అధికంగా శక్తివంతులు కావాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అంతాక్షను వ్యక్తం 'చేరారు. విశాఖ దక్షిణం, 31వ వార్డు, రైల్వే న్యూకోలనీ, సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో పసుపుకుంకుమ కార్యక్రమాన్నీ సంక్రాంతి పండుగలా..అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహిళా ప్రభంజనాన్నీ చూసి.సంద్రమే..చిన్న పోయేలా ఉందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యానించారు. ఆది నుంచి టీడీపీ...ఆడపడుచులే,రక్ష అని కొనియాడారు. 15,91,44వ వారులకు చెందిన ఆడ పడుచులకు రాజు చెక్కులను అందజేశారు. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి అన్నారు. సీఎం చంద్రబాబు మహిళలకు అందిస్తోన్న ప్రోత్సహానీ ప్రస్తుతించారు. నైపుణ్యం, సాంకేతికను అందిపుచ్చుకుంటే..అద్భుతాలు చేయవచ్చన్నారు. ముఖ్యంగా మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తులు ఉండాలని సూచించారు. మహిళలకు అన్నీ రంగాల్లో చేయూత ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పష్టం చేశారు. తెలుగింటి ఆడుపడుచుల సంక్షేమం కోసం..టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని భరోషా ఇచ్చారు. నాలుగేళ్లలో విశాఖ దక్షిణాది గణనీయంగా అభివృద్ధి చేశామన్నారు. ఏడాదిలో 365 రోజులు ప్రజలతోనే ఉంటూ..ప్రజల సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రజలు అడిగిన అమీ అభివృద్ధిపమలుయుద్ధప్రాతిపదికన పూర్తి చేశామన్నారు. లేదా పోన్ చేసి వివరాలు తెలియజేయవచ్చావారు. పీడీ శ్రీనివాస్, టిడిపి నాయకులు నున్న నాగేంధ్ర, ఇరో చిన కుమార్, అల్లూరి సత్యనారాయణరెడ్డి, చిన రెహమాన్, లక్ష్మీ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఎస్పీ గ్రీవెన్స్‌కి 15 ఫిర్యాదులు

విజయనగరం : జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం జరిగిన ప్రజాఫిర్యాలు పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి 15 మంది ఫిర్యాదు దారులు విచ్చేశారు. వీరి నుంచి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎసీకప ఎం.నర్సింహరావు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచ్ సిఐలు జి.రామకృష్ణ, వై.వి.శేఉ పాల్గొన్నారు.

## పూడిమడకలో పండుగ వాతావరణంలో పసుపు -కుంకుమ, పింఛన్ల పంపిణీ



అచ్యుతాపురం : అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా ఆదుకొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ల రెట్టింపు ,డ్వాక్రా మహిళలకు పసుపు -కుంకుమ పథకం ద్వారా రూ . 10 వేల చొప్పున అందిస్తున్నారని రాష్ట్ర టిడిపి నాయకులు లాలం భాస్కరరావు అన్నారు .మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో సోమవారం పసుపు -కుంకుమ,పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు .సంక్షేమ పథకాలు ,అభివృద్ధి పనులు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు .ప్రజలందరూ సీఎం చంద్రబాబుకు అండగా ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ , ఎంపీడీఓ బలరాముడు , వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు ,మాజీ సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపునాయుడు ,టిఎన్ టి యుసి జిల్లా రూరల్ అధ్యక్షుడు వాసుపల్లి అప్పారావు ,టిడిపి నాయకులు గనగళ్ల బాపయ్య ,మేరుగు వెంకటరావు , లాలం నాగేశ్వరరావు ,యువనాయకులు ఉమ్మడి జగన్ ,వివిద శాఖ అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల నూతన కార్యవర్గం ఎన్నిక



విశాఖపట్నం : జిల్లాలో న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వంతో పోరాడి సాధిస్తానని విశాఖ జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాగుపల్లి చిన్నారావు తెలియజేశారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 2019-21 సంవత్సరానికి కొత్తగా నియామకమైన న్యాయవాదుల సంఘం కార్యవర్గాన్ని పరిచయం చేస్తూ ఆయన మాట్లాడారు. ఈనెల 2వతేదీన అంబేద్కర్ భవన్ వేదికగా జరిగిన ఎన్నికల్లో విశాఖ జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి తనను అధ్యక్షుడుగా సభ్యులు ఎన్నుకున్నారని అన్నారు. సంఘ ఉపాధ్యక్షులుగా టి.వి.చక్రవర్తి, పొట్నూరి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా కె.దేముడు, జాయింట్ సెక్రటరీగా బుద్ధ విజయకుమార్, బొబ్బరాల ఆనంద ప్రసాద్, గౌతమీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.నాగకుమారి, ట్రెజరర్‌గా పి.పద్మాభాయి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లంగా పీతల శేఖర్‌బాబు, వి.రవి, కుమార్, యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎల్.ఆర్.కుమార్, రామారాజు, డి.జనార్ధన్‌రావు, బి.కృష్ణారావు, పి.అనంతకుమార్, వి.రమణమ్మ, జె.వి.సుగుణకుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు వెల్లడించారు. తమ సంఘంలో 182మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.

## 10 న జిల్లా స్థాయి యోగా పోటీలు



అనకాపల్లి : తుమ్మపాల వాటర్ వర్క్స్ సమీపంలోగల యోగా లైఫ్ సెంటర్‌లో ఈనెల 10న ఇంటర్ జిల్లా స్థాయి యోగాశన పోటీలు నిర్వహిస్తున్నట్లు శంఖర్ వ్యవస్థాపకులు కరణం బాబూరావు తెలిపారు. ఈనెల 10న జిల్లా స్థాయి యోగా పోటీలకు సంబందించిన బ్రోచర్‌ను ఆవిష్కంరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు 8 విభాగాల వయసులు వారికి ఉంటుందని, 8 నుంచి 45 ఏళ్ల వయస్సు గల శ్రీ పురుషులంతా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. ప్రతీ విభాగంలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

వివరాలకు 9542497812, 9640628294, 9948464087 గల నెంబర్లను సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్స్ బుదిరెడ్డి నర్సింగ రావు, కె. రమాదేవి, పి. సంజీవ్, చైనా టీచర్స్, బి. గోవిందరాజులు, జి. రవికుమార్, బి. గణేష్, కె. దేవి. తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు



విజయనగరం : విజయనగరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా నాలుగున్న సంవత్స రాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. సోమవారం 31వ వార్డు పరిధిలో రెండు పార్కుల ప్రహారీగోడ నిర్మాణానికి చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పుర పాలక సంఘం ఆధ్వ ర్యంలో అన్ని పార్కు లకు ప్రహారీగోడలను నిర్మిస్తున్నా మన్నారు. 31వ వార్డు పరిధిలో పార్కులకు ప్రహారీగోడ నిర్మాణంతో పాటు, పిల్లలు ఆడు కొనేందుకు ఆట వస్తు వులు, పెద్దల కొరకు ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వార్డులను సమానదృష్టితో చూస్తూ ప్రజా సమస్యల పరి ష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. పట్టణంలో మట్టిరోడ్లు లేకుండా చేయడమే ధ్యేయంగా అనేక సిసి, బీటీ రోడ్లను నిర్మించడం జరుగు తుందన్నారు. కొన్ని వార్డుల్లో మిగిలిన చోట్ల కూడా రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంట ామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, గంట్యాడ జడ్పీటీసీ కొరుపోలు రమేష్, వార్డు కౌన్సిలర్ కొర్నాన రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, నమ్మి చిట్టిబాబు, స్థానిక వార్డు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రహదారి భద్రత వారోత్సవాలు



సబ్బవరం : రోడ్డు భద్రత మన అందరి బాధ్యతగా తీసుకుని భద్రతతో కూడిన ప్రయాణం తప్పనిసరిగా పనిచేయాలని సబ్బవరం అదనపు ఎస్ఐ నరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో 30వ జాతీయ భద్రతా వారోత్సవాలు ఈ నెల 4 వతేదీ నుంచి 10వతేదీ వరకు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం అదనపు ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించి అక్కడ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్ఐ నరసింహమూర్తి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వాహనం నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి వాహన చోదకుడు వెనుక ఒక కుటుంబం ఆధారపడి వుంటుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ట్రాఫిక్ నిబంధలు పాటించక పోవడం వల్లనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనువాసరావు, సాయి సంతోష్, పరదేశినాయుడు, దేముడునాయుడు, ఆర్‌కె.నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్ ప్రారంభం



విశాఖపట్నం : బీచ్‌రోడ్డులోని ఒక హోటల్‌లో లేసూత్ర. ముంబయి అనుబంధ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్ పేరిట వారసత్వపు కళాత్మకతను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్ జనరల్ మేనేజర్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్ లేసూత్ర వారి మూడవ మైలురాయి ప్రాజెక్టుగా 24 బొటిక్ గదులు కలిగి ప్రపంచంలోని 50 ఆర్ట్స్ హోటళ్ళ సరసన చేరిందన్నారు. ఇందులో 80కి పైగా గదులు, 7 కాటేజీలు, 3 సింగిల్ బెడ్ రూమ్ అపార్టుమెంట్లు వున్నాయన్నారు. ఈ హేండీ క్రాఫ్ట్ హోటల్ కేవలం విశ్రాంతి పొందే గమ్యస్థానంగా మాత్రమే కాక వ్యాపార, కార్పొరేట్ ప్రయాణికులు బోర్డురూమ్ వేళల అనంతరం వారికి తగిన అనుభూతి కలుగుతుందన్నారు.

స్థానిక కళాకారులు రూపొందించిన ఎన్నో రకాల కళాత్మక వస్తువులు విక్రయించే ఆంధ్రా క్రాఫ్ట్ గిఫ్ట్ షాపు కూడా ఆ హోటల్‌లో వుందని, నగర ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు, ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

## 55 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 53 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తన కుటుంబ సభ్యుల పేర్లను నకిలీ లబ్ధిదారులుగా తయారు చేసి ఆ పేర్లతో సుమారు రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దానికి ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ మద్దతు ఇస్తే దాన్ని జనసేన పార్టీ అడ్డగించిందన్నారు. ఆ తర్వాత అనేక రకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఢిల్లీ స్థాయిలో ఆందోళన చేసినా ప్రభుత్వం సిగ్గుపడకపోవడం వారికే సిగ్గు చేటన్నారు. కానీ న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, మళ్ల రాజా, గల్లా వినోద్, కోరుకొండ జగదీష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కుల పంపిణీ



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సోమవారం వివిధ గ్రామాలలో డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేసారు. సోమవారం పసుపు కుంకుమ కార్యక్రమంలో భాగంగా కెఎన్‌ఆర్‌పేట, రాజుపాలెం, సిరసపల్లి, కూండ్రం, తదితర గ్రామాల్లో వీటిని అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఏదిగేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ పథకాన్ని మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకొక్క మహిళకు 10 వేల రూపాయుల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, తెలుగుదేశంపార్టీ నాయకులు, మళ్ల సురేంద్ర, సిరసపల్లి సన్యాశిరావు, స్థానిక సర్పంచ్‌తో పాటు, కార్యకర్తలు పాల్గొన్నారు. త్వరలోనే స్మార్ట్ ఫోనులు అందజేయడం జరుగుతుందన్నారు. వీలిన గ్రామాలను 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామాల్లో ఘనస్వాగతం లభించింది.

## రాష్ట్ర అభివృద్ధి కోసం మహిళలంతా మళ్లీ టిడిపిని గెలిపించాలి

**పసుపు కుంకుమ పంపిణీ సభలో ఎంపీపీ సుకల రమణమ్మ.**

నర్సీపట్నం : అట్టహాసంగాను పండగ వాతావరణంలోని పసుపు కుంకుమ పెంచిన పింఛన్లు సోమవారం పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. గురందొరపాలెం, వేములపూడిలోను, మున్సిపాలిటీ లోని వార్డు లోనూ పసుపు కుంకుమ పింఛన్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళా తెలుగుదేశం ప్రభుత్వంలో 20 వేల రూపాయలు నేరుగా నగదు పొందుతున్నారన్నారు. రెండు వందల రూపాయలు ఉన్న పింఛన్లు టిడిపి 2000 రూపాయలు చేసిందన్నారు. 130 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు

# ప్రతి శనివారం డిస్ట్రిక్టు ఇండస్ట్రీ ప్రమోషన్ కమిటీ సమావేశం

**- జిల్లా కలెక్టర్ కె.భాస్కర్**



**సింగిల్ విండో ద్వారా అందే ధరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలి పరిశ్రమల ప్రోత్సాహకాలు వారం రోజుల్లోనే మంజూరు చేయాలి రాచపల్లి ఎం.ఎస్.ఎం.ఇ.పార్కులో ప్లాట్ల కేటాయింపుకు దరఖాస్తులు ఘోస్టు ఎంటర్ ప్రైజెస్ పాలసీపై అభిప్రాయాలు వారంలో అందజేయాలి**

విశాఖపట్నం : ఇకపై ప్రతి శనివారం డిస్ట్రిక్టు ఇండస్ట్రీ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.రామలింగేశ్వర రాజు జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అద్యక్షతన కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ కన్వీనర్ మరియు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.రామలింగేశ్వర రాజు సమావేశ అజండాను అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. ప్రతి శనివారం సాయంత్రం ఈ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో వారం రోజుల్లో పే ముందు వారం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, ఇచ్చిని ఆమోదాలను అమలు పర్చాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సింగిల్ విండో ద్వారా అందే ధరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించాలని, పరిశ్రమల ప్రోత్సాహకాలు వారం రోజుల్లోనే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని ఆమోదాలు వెంటనే మంజూరు చేయాలని, ఆమోదం కోసం పై అధికారులకు పంపినట్లైతే సత్వరమే ఆమోదం వచ్చే బాద్యతను సంబందిత శాఖల అధికారులే వహించాలన్నారు. పై అధికారుల నుండి ఆమోదం రాలేదనే వంకతో కాలవ్యాపన చేయవద్దన్నారు. రాచపల్లి ఎం.ఎస్.ఎం.ఇ.పార్కులో ప్లాట్ల కేటాయింపు ప్రగతి అంతగా లేనందున మళ్లీ దరఖాస్తులు స్వీకరించాలని ఏ.పి.ఐ.ఐ.సి.అధికారులకు ఆయన సూచించారు. చిన్న చిన్న ప్లాట్లను తీసుకొనేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, వాటన్నింటినీ కలుపుతూ పెద్ద పెద్ద ప్లాట్లగా కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. ఘోస్టు ఎంటర్ ప్రైజెస్ పాలసీపై పరిశ్రమల అసోషియేషన్లు వారం రోజుల్లో తమ అభిప్రాయాలను జిల్లా పరిశ్రమల శాఖకు అందజేయాలని ఆయన కోరారు. గాజువాక ఆటోనగర్ ఇండస్ట్రియల్ పార్కుకు వారం రోజుల్లో త్రాగునీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వాలని జి.వి.ఎం.సి. అధికారులను ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తదుపరి సమావేశానికి హాజరై అందుకు గల కారణాలను వివరించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

విశ్వేశ్వరనగర్ నుండి తుంగ్లాం వరకు మరియు శ్రీనగర్ నుండి తోకాడ వరకు సి.సి.రోడ్డు వేసేందుకు అయ్యే ఖర్చులో జివిఎంసి 50 శాతం నిధులు భరించాలన్నారు. అయితే ఇలా వాటాగా వెచ్చించాల్సిన 50 శాతం నిధులను ప్రభుత్వం నుండి పొందేందుకు ప్రతిపాదనలు పంపాలని జనరల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ రహదారుల నిర్మాణంలో వ్యయాన్ని భారీ తగ్గించేందుకు ఐలా కన్సల్టేషన్ తో అంచనాలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆటోనగర్లో కూల్చివేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ స్థలంలో పోస్టాఫీసు, ఫస్టుఎయిడ్ , ఏటిఎం, క్యాంటీన్ మరియు బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన సమదాయాన్ని నిర్మించేందుకు, అంచనాలు తయారు చేసేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. అగనంపూడి ఐలా భవనాల ప్లాన్ల ఆమోదంలో ఎ.పి.ఐ.ఐ.సి.వెబ్ సైట్ లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని జోనల్ మేనేజర్ యతిరాజులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఆన్ లైన్ ద్వారా అందిన 111 క్లెయిమ్లకు రూ.11.32 కోట్ల ఇన్ సెంటివ్ ను మంజూరు చేసేందుకు ఆమోదం తెలిపారు.

ఏ.పి.ఐ.ఐ.సి. జోనల్ మేనేజరు యతిరాజులు, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. లక్ష్మీనారాయణ, విద్యత్ శాఖ ఎస్.ఇ. ప్రసాద్ , ఐలా కమీషనర్, వుడా, జి.వి.ఎం.సి. పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అరకు ఘాట్ రోడ్డు విస్తరణ చేయాలి

అరకులోయ : అరకులోయ నుండి విశాఖపట్టణంకి ప్రయాణం చెయ్యలంటే పర్యాటకులు స్తానీక వాహన చోదకులు ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని అరకు ఘాట్ రోడ్డు మలుపులు తిరిగి తిరిగి ప్రయానించవలసి పరిస్తితి అనీ పలువురు పర్యాటకులు స్తానీకులు వాపోతున్నారు.ఎప్పుడు ఏ చోట ఏ మలుపు దగ్గర ప్రమాదం జరుగుతుందో అనీ భయంతో వాహనాలు నడుపుతున్నారు.అరకులోయ ప్రాంతం బాగ అభివృధి చెందడం దేశంలో కాదు ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతి గాంచడం వల్ల పర్యాటకులు పెరగడంతో అరకులోయలో అన్ని విధాలుగా ఆదాయం వస్తుంది కాబట్టి ప్రభుత్వం వారు అరకులోయ నుండి విశాఖపట్టణం ప్రయాణించుటకు చిన్నగా ఉన్నా ఘాట్ రోడ్డును వెడల్పు చేసి విస్తరణ చేస్తే ఇంకా అధిక సంఖ్యలో పర్యాటకులు పెరిగే ఆవకాశం ఉంది అలాగే ఎటువంటి ప్రమాదాలు కుడాజరగ్గాకుండ నివారణ అవుతుంది అనీ పలువురు పర్యాటకులు స్తానీకులు అంటున్నారు.

# ఈ ఏడాది వృద్ధి 7.3 శాతం ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉంటుందని ప్రపంచబ్యాంక్ అంచనావేస్తున్నది. ఆ తర్వాతి రెండు ఆర్థిక సంవత్సరాల్లో సరాసరిగా వృద్ధి 7.5 శాతంగా ఉంటుందని తెలిపింది. పెట్టుబడులు, వినియోగంతో పెరుగుదలే దీనికి కారణమని బ్యాంక్ విశ్లేషించింది. అంతేకాక వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ కొనసాగనున్నదని పేర్కొంది. ఇదే సమయంలో పొరుగు దేశమైన చైనా వృద్ధిరేటు 6.2 శాతంగా ఉంటుందని వరల్డ్ బ్యాంక్ అంచనావేస్తున్నది. 2021లో మాత్రం ఇంకా తగ్గి 6 శాతానికి పరిమితం కానున్నదని 2019 సంవత్సరానికిగాను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతేడాది విషయానికి వస్తే చైనా 6.5 శాతం వృద్ధిని అంచనావేస్తున్న ప్రపంచ బ్యాంక్..ఇదే భారత్ 7.3 శాతంగా ఉండనున్నదని తెలిపింది.

పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులకు లోనవడంతో 2017లో దేశ వృద్ధి 6.7 శాతానికి పరిమితం కాగా, ఇదే సమయంలో చైనా 6.9 శాతం నమోదు చేసుకున్నది. దేశీయ వృద్ధిలో గతేడాది భారత కంటే చైనా ముందుందని, అయితే ఈ ఏడాది మాత్రం ఆ దేశ వృద్ధి మందగిస్తున్నది అంచనావేస్తున్నది. ప్రస్తుతానికి అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత్..భవిష్యత్తుల్లోనే ఇదే జోరు కొనసాగనున్నదని వరల్డ్ బ్యాంక్ ప్రాస్పెక్ట్స్ గ్రూపు డైరెక్టర్ అయాన్ కోస్ తెలిపారు. వినియోగంలో పెరుగుదల, పెట్టుబడులు భారీగా పుంజుకోవడంతో ఈ ఏడాది వృద్ధి 7.5 శాతానికి ఎగబాకనున్నని చెప్పారు. దేశవ్యాప్తంగా డిమాండ్ ఊపందుకోవడం, నిర్మాణాత్మక సంస్కరణలకు పెద్దపీట వేయడంలోభాగంగా అమలులోకి తెచ్చిన జీఎస్టీ, బ్యాంకులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారీ స్థాయిలో నిధుల కేటాయించడం కూడా ఆర్థిక వృద్ధి మరింత పరుగులు పెట్టనున్నదని తెలిపింది.

దీనికితోడు ప్రైవేట్ వినిమయం పెరుగుతుండటం, పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ఇటీవల ప్రవేశపెట్టిన పాలసీ నిర్ణయాలు పరోక్షంగా దోహదం చేశాయని, ముఖ్యంగా వచ్చే ఏడాది జీడీపీలో కరెంట్ ఖాతాలోటు(క్యాడ్) 2.6 శాతానికి పరిమితంకానున్నదని వెల్లడించింది. ద్రవ్యోల్బణ విషయానికి వస్తే 2 శాతం నుంచి 6 శాతం మధ్యలో ఉంటుందని రిజర్వు బ్యాంక్ అంచనాకు వరల్డ్ బ్యాంక్ జై కొట్టింది.

ఇటీవల అమలులోకి వచ్చిన జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దుతో అనాధికార విభాగం నుంచి అధికార విభాగానికి బదిలీ అయ్యేవారు పెరిగారని తెలిపింది. భారత్ నికరంగా ఏడు శాతం వృద్ధిని సాధించనున్నదని, భవిష్యత్తులో కూడా ఇంతే స్థాయిలో కొనసాగనున్నదని విలేకరు అడిగిన ప్రశ్నకు కోస్ సమాధానమిచ్చారు. ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్ సంస్కరణలకు మొగ్గుచూపే అవకాశాలు లేవని ఆయన స్పష్టంచేశారు.

**మూడో అతిపెద్ద వినిమయ మార్కెట్**

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వినిమయ మార్కెట్‌గా భారత్ అవతరించనున్నదని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) అంచనా వేసింది. అమెరికా, చైనా తర్వాత భారతీయ కన్స్యూమర్ మార్కెటేనని బుధవారం ఓ నివేదికలో అభిప్రాయపడింది.



2030 నాటికి ప్రస్తుతమున్న 1.5 లక్షల కోట్ల డాలర్ల నుంచి దాదాపు 6 లక్షల కోట్ల డాలర్లకు కన్స్యూమర్ మార్కెట్ పెరిగే వీలుందని చెప్పింది.

# కామాంధుడికి కఠిన శిక్ష

## 13 ఏళ్లు జైలు ...ఇనుప కర్రతో 12 దెబ్బలు విధించిన కోర్టు

12 ఏళ్ల బాలికపై అత్యాచారం లైంగిక దాడికి పాల్పడినందుకు భారత్‌కు చెందిన 31 ఏళ్ల వ్యక్తికి 13 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ సింగపూరు కోర్టు తీర్పు వెల్లడించింది. అంతేకాదు ఇనుము కర్రతో 12 దెబ్బలు కూడా కొట్టాలని తీర్పులో పేర్కొంది.

భారత్‌కు చెందిన ఉదయకుమార్ దక్షిణామూర్తి సింగపూర్‌లో ఓ చిన్న షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఓ 12 ఏళ్ల బాలికను పరిచయం చేసుకుని ఆమెకు బహుమతులు ఇచ్చాడు. బయట ప్రపంచానికి తన భార్యగా పరిచయం చేసుకున్నాడు.

భార్యగా చెప్పుకుని ఆ చిన్నారిని లొంగదీసుకున్నాడు. మూడునెలలకు పైగా ఆమెపై లైంగికంగా దాడి చేసి అత్యాచారానికి పాల్పడే వాడని స్థానిక పత్రికలు కథనాలు ప్రచురించాయి.

ఇక ఉదయ్‌కుమార్‌పై మరో నాలుగు ఛార్జి షీట్లు దాఖలయ్యాయి. ఈ చార్జిషీట్లపై సింగపూర్‌లోని హైకోర్టు విచారణ చేసింది. ఈ ఘటన 2016లో సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్య చోటుచేసుకుంది. అయితే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అది కూడా ఉదయ్ కుమార్ సంబంధం నెరుపుతున్న మరో యువతి ఉదయ్ ఫోన్‌లో 12 ఏళ్ల బాలికకు సంబంధించిన నగ్న వీడియో ఉండటంతో ఆయన్ను ప్రశ్నించింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బయటపడింది. సెక్స్ నేర్పిస్తానని మాయమాటలు చెప్పి లైంగిక దాడి ఈ కేసును విచారణ చేసిన జడ్జి పాంగ్ ఖాంగ్ చౌ... మైనర్ బాలికను ఉదయ్ కుమార్ లొంగదీసుకున్నాడని, ఆమె అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుని లైంగికంగా దాడికి పాల్పడ్డాడని అభిప్రాయపడ్డారు. చిన్నారి జీవితాన్ని నాశనం చేసిన ఈ వ్యక్తికి 13 ఏళ్లు పాటు జైలు శిక్ష విధిస్తున్నట్లు తన తీర్పులో పేర్కొన్నారు. తనతో సెక్స్‌లో పాల్గొనాలని 12ఏళ్ల బాలికతో ఉదయ్‌కుమార్ చెప్పగా...తనకు సెక్స్ అంటే ఏమిటో తెలియదని చిన్నారి చెప్పినట్లు చార్జిషీటులో పోలీసులు పేర్కొన్నారు.

సెక్స్ అంటే ఏమిటో నేర్పిస్తానని చెప్పి బాలికపై లైంగిక దాడి చేశారని పోలీసులు వెల్లడించారు. కోరిక తీర్చుకునేందుకు చిన్నారికి బొమ్మలు, ఐస్ క్రీములు ఎర రెండు సార్లు చిన్నారిపై లైంగికంగా దాడి చేయాలని భావించినప్పటికీ అది సాధ్యం కాలేదని ఆ తర్వాత బహుమతులు ఇచ్చి చిన్నగా బాలికను లొంగదీసుకున్నట్లు



ఉదయ్ కుమర్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ చిన్నారితో లైంగికంగా కలిసిన తర్వాత ఆమెకు ఎలాంటి బహుమతులు ఇచ్చేవాడు కాదని పోలీసుల విచారణలో తేలినట్టు లాయరు న్యాయస్థానానికి వెల్లడించారు. తన తొలిపరిచయం తర్వాత బాలికతో చాటింగ్ చేసేవాడని చెప్పిన పోలీసులు ఆ తర్వాత అమ్మాయి నగ్న వీడియోలు ఫోటోలు తనకు పంపాల్సిందిగా కోరేవాడని వెల్లడించారు. ఇందుకు బాలిక ఒప్పుకోకపోవడంతో తను పనిచేసే షాపులో ఐస్‌క్రీములు, ఇతర బొమ్మలు ఉచితంగా ఇచ్చేవాడని పోలీసులు పేర్కొన్నారు. ఇలా ఆ బాలికను మచ్చిక చేసుకుని తనపై లైంగికంగా దాడి చేసినట్లు పోలీసుల విచారణలో ఉదయ్ కుమార్ ఒప్పుకున్నట్లు న్యాయవాది న్యాయస్థానానికి వివరించారు.

# క్షణికావేశంతో జీవితం నాశనం...!

హైదరాబాద్ : అనుమానం పెనుభూతం అంటారు. ఎదుటి వాడిమీద అనుమానం అనేదే రాకూడదు. అనుమానం అనే విత్తనం నాటుకుంటే క్షణాల్లో అది మహావృక్షంగా మారిపోతుంది. ఇదే అనుమానం స్నేహితులు, బంధువుల విషయంలో అనుమానం తలెత్తితే నివృత్తి అయ్యే అవకాశాలు లేకపోలేదు. కాని సొంత భార్య విషయంలో అనుమానం మొదలైతే దాని పర్యావసానాలు మాత్రం చాలా దురుణంగా ఉంటాయి. చిన్న అనుమానం పూడ్చుకోలేని అగాధం లోకి నెట్టివేయబడుతుంది. పాత రోజుల్లో, ప్రవర్తన మీద, ఎదుటి వ్యక్తుల మీద మాత్రమే అనుమానాలు వ్యక్తం అవుతుండేవి. సాంకేతికత పెరిగిపోయిన ప్రస్తుత తరుణంలో అనుమానం పలు రూపాల్లో మానవ సంబంధాలపై దాడి చేస్తోంది.

స్మార్ట్ ఫోన్లు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతూ జీవిత కాల విషాదాన్ని మిగిల్చుతున్నాయి. సంతానం ఉన్న కుటుంబాలైతే అనుమానమనే పిశాచానికి పిల్లలు అనాథలుగా మారే సందర్భాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా భార్య వాట్సప్ కు వచ్చిన ఓ మెస్సేజ్ ను చదివిన భర్త అవాక్కయ్యాడు. ఏంటని నిలదీసిన పాపానికి సదరు భార్యామణి ఇంట్లోనుండి వెళ్లి పోయింది. ఈ వరుస సంఘటనలకు కలత చెందిన సదరు భర్త మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వారి సంతానం అనాదగా మారిపోయింది. ఇతకీ సెల్ ఫోన్ వాట్సప్ పెట్టిన చిచ్చు ఎక్కడ, ఎలా జరిగింది.? తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..!!




ప్రేమించి పెళ్లిచేసుకున్న భార్య ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోవడంతో భర్త మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. కన్నతల్లి వెళ్లిపోవడం, తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో అభం శుభం తెలియని చిన్నారి ఏడుస్తుండడంతో స్థానికులు చేరదీశారు. కడప జిల్లా, ఊటూరు మండలం, దొంగూరు గ్రామానికి చెందిన ఎర్రగోను మల్లికార్జున్‌రెడ్డి కుమారుడు ఇరవై ఆరేళ్ల చరణ్‌రెడ్డి, విజయవాడకు చెందిన పావనిరెడ్డి ప్రేమించుకుని పెద్దలకు తెలియకుండా పెళ్లిచేసుకున్నారు. చేసుకుంది ప్రేమ వివాహం..! వైవిహిక జీవితంలో చిచ్చు పెట్టిన వాట్సాప్...!! ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న చరణ్‌రెడ్డి కుటుంబంతో కలిసి నాలుగు సంవత్సరాలుగా చింతల్ పద్మానగర్ ఫేజ్-2లో నివసిస్తున్నాడు. వీరికి ఏడాదిన్నర వయస్సుగల బాబు ఉన్నాడు. మూడు రోజుల క్రితం భార్య పావనిరెడ్డికి ఓ వ్యక్తి నుంచి వచ్చిన 'ఐ లవ్ యూ' మెసేజ్‌ను చరణ్‌రెడ్డి చూసి ఆమెను అడగగా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. కుమారుడిని భర్త వద్ద వదిలేసి వెళ్లిపోయింది. మనస్తాపం చెందిన చరణ్‌రెడ్డి గురువారం రాత్రి కుమారుడిని నిద్రపుచ్చి ఇంట్లో ఐరన్ రాడ్డుకు చీరతో ఉరేసుకున్నాడు. భార్యకు ఐలవ్ యూ మెస్సేజ్..! ఖంగు తిన్న భర్త..! ఆత్మహత్య..!! శుక్రవారం తెల్లవారు జామున బాలుడు ఏడుస్తుండడంతో పక్కింటి వారు తలుపులు కొట్టగా తీయలేదు. కిటికీలో నుంచి చూడగా చరణ్‌రెడ్డి ఉరేసుకొని కనిపించడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తల్లి వెళ్లిపోవడం, తండ్రి మృతిచెందడంతో బాలుడు అనాథగా మారి దిక్కులు చూస్తుండడం పలువురికి కంట తడి పెట్టించింది.

# మరో 'అర్జున్‌రెడ్డి'




సందీప్ వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'అర్జున్‌రెడ్డి' తెలుగులో ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ముఖ్యంగా యూత్‌లో విశేష ఆదరణను పొందింది. ఇప్పుడు ఈ చిత్రం తమిళ, హిందీ భాషల్లో రీమేక్ అవుతోంది. తమిళంలో ఈ సినిమాను 'వర్మ' పేరుతో బాల తెరకెక్కిస్తున్నారు. ఇందులో కథానాయకుడిగా విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ నటిస్తున్నాడు. మేఘా కథానాయిక. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.

తెలుగు కథను కొద్ది మార్పులతో తమిళ నేటివిటీ అనుగుణంగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతోంది. 'అర్జున్‌రెడ్డి'లో విజయ్ ఫుట్‌బాల్ ఆడితే, ఇందులో ధ్రువ్ హాకీ ఆడుతూ కనిపించాడు. ఆస్పత్రిలో సర్జరీ, బులెట్‌పై వెళ్లే సన్నివేశాలు సహా చాలా సీన్లు అర్జున్‌రెడ్డిని గుర్తుకు తెస్తున్నాయి.

ఈ4 ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ముఖేష్ మెహతా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రాధన్ స్వరాలు సమకూరుస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగులో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ చిత్రం తమిళంలో ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి. అన్నట్లు హిందీలో 'కబీర్‌సింగ్' పేరుతో సందీప్ వంగా దర్శకత్వంలోనే రీమేక్ అవుతోంది. అక్కడ షాహిద్ కపూర్, కియారా అడ్వాణీ నాయకనాయికలు.

# చిత్రభాను

## పెళ్లిచేస్తామన్నారు!

ధడక్ చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి చక్కటి అభినయంతో అందరిని మెప్పించింది జాన్వీ కపూర్. సినీరంగ ప్రవేశానికి ముందే ఈ సొగసరి ప్రేమాయణం గురించి వార్తలు వినిపించాయి. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మనవడు శిఖర్ పహారియా అనే యువకుడితో జాన్వీకపూర్‌లో ప్రేమలో ఉందని ముంబయి మీడియాలో వార్తలొచ్చాయి.

తాజాగా తన ప్రేమ వ్యవహారం గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది జాన్వీకపూర్. ప్రేమ విషయం తెలుసుకున్న జాన్వీ తల్లిదండ్రులు శ్రీదేవి, బోనీకపూర్ ఆమెపై సీరియస్ అయ్యారట. మీడియాలో వచ్చిన వార్తల్ని చూసి అమ్మనాన్న చాలా సీరియస్ అయ్యారు. ఆ అబ్బాయి ఎవరో చెప్పు...మేమే పెళ్లి చేస్తాం అని చెప్పారు. అయితే నేను ఎవరినీ ప్రేమించడం లేదని వారితో చెప్పాను.

ఇష్టం వేరు, ప్రేమించడం వేరని..రెండు భావాల మధ్య తేడా ఉంటుందని వివరించే ప్రయత్నం చేశాను. అయితే నా మాటల్లోని లాజిక్ వారికి అర్థం కాలేదు అని చెప్పుకొచ్చింది జాన్వీకపూర్. ముంబయి సినీ వర్గాలు మాత్రం ఈ జంట ప్రేమాయణం నిజమే అని చెబుతున్నాయి.



వీరిద్దరు కలిసి తీసుకున్న వ్యక్తిగత ఫొటోలు కొన్ని సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. జాన్వీకపూర్ త్వరలో తఖ్త్ అనే చిత్రంలో నటించబోతున్నది.

## వృద్ధుడి పాత్రలో...?



కేవలం విజయాలు సాధిస్తే సరిపోదు. పాత్రలపరంగా ప్రయోగాలు చేసినప్పుడే ప్రేక్షకుల హృదయాల్ని గెలుచుకోగలుగుతామని నమ్ముతున్నారు మన యువహీరోలు. ఈ దిశగా వైవిధ్యమైన పాత్రల వైపు మొగ్గుచూపుతున్నారు. తాజా చిత్రంలో యువహీరో శర్వానంద్ వృద్ధుడి పాత్రలో కనిపించబోతున్నారు. వివరాల్లోకి వెళితే... సుధీర్‌వర్మ దర్శకత్వంలో శర్వానంద్ ఓ చిత్రాన్ని చేస్తున్న విషయం తెలిసిందే. పీరియాడికల్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో శర్వానంద్ పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగుతుందట. ఈ చిత్ర కథకు 1980దశకాన్ని నేపథ్యంగా ఎంచుకున్నారు. ఈ సినిమాలో శర్వానంద్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. కథానుగుణంగా కొన్ని సన్నివేశాల్లో ఆయన వృద్ధుడిగా కనిపిస్తారని తెలిసింది. ప్రోస్థటిక్ మేకప్ ద్వారా వృద్ధుడి గెటప్‌ను తీర్చిదిద్దుతున్నారు. కల్యాణిప్రియదర్శిని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్నది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది.

# హరికథకు ఆద్యుడు ఆదిభట్ల

- సాంస్కృతిక రాజధానిగా చేసేందుకు కృషి
- విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు





విజయనగరం: జిల్లాను సాంస్కృతిక రాజధానిగా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, భారతదేశంలో ఒక అరుదైన సంఘటన సంగీత కళాశాల శత జయంతి ఉత్సవాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మరియు విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో కూడా సంగీత, నృత్య కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం ఉదయం జరిగిన ఊరేగింపులో కళాకారులు 6వేల మంది పాల్గొన్నారు. హరికథా పితామహులు అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు స్వగ్రామం అజ్జాడలో పాఠశాలకు వారి పేరు పెట్టాలని నిర్ణయించామన్నారు.

ఉత్సవాలకు 2.5 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. వసతి గృహానికి, ఇతర మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపిచాలని ఆదేశించారు.

**ఇదో కళాక్షేత్రం..**

గనుల భూగర్భ శాఖా మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఇదో కళాక్షేత్రంగా మారిందని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు కలిసి మరలా కళాశాలకు జీవం పోశారని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా హరికథా చూడామణి కోట సచ్చితానంద శాస్త్రికి శతజయంతి పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, జెడ్పీ చైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే మృణాళిని, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసనాయుడు, గ్రాంధాలయ అధ్యక్షుడు బొద్దుల నరసింగరావు, జె.సి. వెంకటరమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనురాధా పరశురాం, కళాశాల పూర్వ ప్రధానాచార్యులు శేషయ్య శాస్త్రి, ద్వారం దుర్గాప్రసాదరావు కళాకారులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు జెండావూపి ప్రారంభించారు.

# గీతం కంప్యూటర్ సొసైటీ సాంకేతిక ఉత్సవం



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అనుబంధంగా గల కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "హలో ఎమ్ ఆర్ట్ ఇన్ "పేరిట సాంకేతిక యువజనోత్సవాన్ని ఎన్.ఎస్.టి.ఎల్ అసోసియేట్ డైరక్టర్, సైంటిస్ట్-జి డాక్టర్ ఎస్.రాజా ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్ ద్వారా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. దేశ నౌకాదళ రక్షణ పరిశోధనా శాలలో సముద్ర గర్భంలో శత్రువులపై దాడికి ఉపయోగించే మందు పాత్రలు, వాహనాలు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో డిజైన్ చేస్తున్నామన్నారు. ఎయు కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ ఎమ్.శశి మాట్లాడుతూ కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థులు నిరంతరం ఐటి రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఐటి రంగంలో ప్రవేశించాలంటే నిరంతరం విద్యార్థిగా ఉండాలని కొత్త అంశాలను ఆకళింపు చేసుకోవాలన్నారు. గీతం కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, గీతం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు ఆదిత్య చటోపాధ్యాయ, ఫ్యాకల్టీ సలహదారు ప్రొఫెసర్ ఆర్.శిరీష తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పసుపు-కుంకుమ చెక్కుల పండగ

- ఇచ్చిన హామీలు శతశాతం నెరవేరుస్తున్నాం
- రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రంలో గల ప్రతీ డ్వాక్రా మహిళ ముఖాలలో సంతోషాలను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం పసుపు - కుంకుమ కింద 10 వేల రూపాయలను నగదు రూ పేణా ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని రాష్ట్ర మానవవ-నరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పద్మనాభం మండలంలో జరిగిన పసుపు - కుంకుమ, ఫించన్లు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు కార్యక్రమాలను పండగ వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 55 లక్షల మంది 13 రకాల ఫించన్లను తీసుకుంటున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు కులమతాలు, పార్టీలకతీతంగా అందించే విదంగా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ 10వేల రూపాయలకు సంబంధించి మూడు చెక్కులను ఒకేసారి ఇవ్వనున్నామని, ఫిబ్రవరిలో రూ 2500/- , మార్చిలో రూ 3500/- , ఏప్రిల్ లో రూ.4000/- చొప్పున మార్చుకొనే విదంగా చెక్కులను అందజేయడం జరుగుతున్నదన్నారు. అదే విధంగా ఫించన్లకు సంబందించి రూ 1000/- నుండి 2000/- చేసి పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఎన్నికల మాని ఫెస్టో లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చారన్నారు. నెల జీతం మాదిరి అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారులకు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నదన్నారు. గతంలో మూడు రకాల ఫించన్లను ఇచ్చావారని, నేడు 13 రకాలు ఫించన్లను అందించడం జరుగుతున్నదన్నారు. ఇవే కాకుండా చంద్రన్న బీమా, పెళ్లికానుక, అన్న క్యాంటీన్లు, చంద్రన్న పండగ కానుకలను అందించడం జరుగుతున్నదన్నారు. పసుపు - కుంకుమకు సంబందించి జిల్లాలో 8,12,938 మందికి సుమారు 812 కోట్ల రూపాయలను అందించడం జరుగుతున్నదన్నారు. పసుపు-కుంకుమ కింద నగదుకు సంబంధించి బ్యాంకు నుండి నేరుగా నగదును పొందవచ్చునన్నారు. అన్ని బ్యాంకులలో సరిపడ నగదు ఉన్నదని, బ్యాంకు అధికారులు ఈ నగదుకు సంబందించి వేరే లావాదేవీల ఖాతాలకు జమ చేయరాదని, తప్పని సరిగా సంబందిత లబ్దిదారులకు నగదు పంపిణీ చేయాలన్నారు. ఈ డబ్బులను మీ కుటుంబ అవసరాలకు, వైద్య ఖర్చులకు, పిల్లల అవసరాలకు ఉపయోగించుకొని సంతోషంగా ఉండాలన్నారు.

పసుపు - కుంకుమ లబ్దిదారులకు 13 కోట్ల 15 లక్షల చెక్కుల పంపిణీ చేసారు. వివాహం చేసుకున్న వధూవరులను ఆశీర్వదించి చంద్రన్న పెళ్లి కానుకను అందజేశారు. వికలాంగులకు పించన్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డైరెక్టర్ మణిశంఖర్ నాయుడు, ఎ ఎం సి చైర్మన్ కోరాడ నాగభూషణం, ఎం పిపి కాళ్ల పద్మ, జెడ్ పిటిసి దామోదరరావు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంఎల్ ఎ అప్పల నూర్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ నం.1.. టీమిండియా నం.2

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల



ముంబయి: ఐసీసీ ప్రకటించిన తాజా వన్డే ర్యాకింగ్స్‌లో టీమిండియా రెండో స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనల్లో టీమిండియా వన్డే సిరీస్‌లను కైవశం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో టీమిండియా 122 రేటింగ్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఇంగ్లాండ్ 126 రేటింగ్‌తో తొలి స్థానంలో ఉండగా దక్షిణాఫ్రికా మూడో స్థానంలో ఉంది. బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా సారథి విరాట్ 887 రేటింగ్‌తో తొలి స్థానంలో, తాత్కాలిక సారథి రోహిత్ శర్మ 854రేటింగ్‌తో రెండో స్థానాల్లో కొనసాగుతున్నారు. వీరిద్దరి తర్వాత న్యూజిలాండ్ ఆటగాడు రాస్ టేలర్ మూడో స్థానంలో ఉన్నాడు. పదో స్థానంలో శిఖర్ ధావన్ నిలిచాడు. ఎంఎస్ ధోనీ 17వ స్థానంలో, కేదార్ జాదవ్ ఎనిమిది స్థానాలు మెరుగు పరుచుకుని 35వ స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. నాలుగో స్థానంలో కుల్‌దీప్ ఉండగా, చాహల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు.

## తాణాంలో అడిటోరియం శంకుస్థాపన

# భరణికంలో రహదారి ప్రారంభం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



పరవాడ: పరవాడ మండలం తాణాం గ్రామంలో బాలికల రెసిడెన్షియల్ స్కూలులో అడిటోరాయం శంకుస్థాపన చేసిన కింజరాపు అచ్చం నాయుడు బీసీ వెల్ఫేర్ మంత్రి విచ్చేసినారు. ఈయనతో పాటు పెందుర్తి శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భరణికంలో రహదారి, ఇ.బోనంగిలో కాపు భవనం శంకుస్థాపన, వెన్నెలపాలెం గ్రామంలో ఎన్టీపీసీ నిధులు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన ఏసి కళ్యాణ మండపాన్ని ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పైల జగన్నాథరావు. ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, ఎఫ్ సి ఐ మెంబర్ పైల సన్యాశిరాజు, తాణాం ఎంపిటిసి సభ్యులు కన్నూరు దేవి, మాజీ ఎంపిపి మాదంశెట్టి నీలబాబు, తహసీల్దార్ కెవివి శివ, ఎమ్డీవో కరుణా కుమారి, ఎమ్ఇఒ సునీత, ఇఒఆర్ డి హేమసుందర్, అధికారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## జిల్లా మినరల్ ఫౌండేషన్ పనులన్నీ మంజూరు



విశాఖపట్నం: జిల్లా మినరల్ ఫౌండేషన్ పనులన్నీ సత్వరమే మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీతా సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వ హించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయాన్ని వెల్లడి చేశారు. జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధులు రూ.23.91 కోట్లతో 658 పనులను ప్రతిపాదించామని కలెక్టర్ వివరించారు. ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీతా మాట్లాడుతూ ఇంకా కొన్ని జిల్లా లకు చెందిన విజన్ డాక్యుమెంట్లు అందలేదని, వెంటనే వాటిని పంపిచాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయ వాడ నుండి ప్రధాన కార్యదర్శితో పాటు సంబందిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఉన్నతాధికారులు మరియు జిల్లాలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్-2 ఎ.శిరి, గృహ నిర్మాణ సంస్థ పి.డి. ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com